వాస్తవాలు పలుకు DD9

TGTEL/26/A2635

వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 132 | 24-09-2026 | గురువారం | పేజీలు: 10 | వెల: 3/-

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాక రైతాంగం కన్నీళ్లు పెడుతోంది

- నీళ్లు ఉన్నా రైతులకు సాగునీరు అందడం లేదన్న హరీశ్ రావు
- కేఎల్ఐ మోటార్లను పూర్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్
- గోదావరి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శ
- 288 టీఎంసీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



3



2

జూరాలకు 3 టీఎంసీల నీరు

- విడుదలకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- విడతల వారీగా నీటిని విడుదల చేసేందుకు డీకే శివకుమార్ ఓకే
- జూరాల కింద నీటి అవసరాలను వివరించిన తెలంగాణ ప్రజాప్రతినిధులు
- ఉమ్మడి పాలమూరు మంత్రుల నేతృత్వంలో భేటీ
- రైతుల సమస్యలను కర్ణాటక సీఎం దృష్టికి తీసుకెళ్లిన నేతలు



సీఈసీ, ఈసీల నియామకంపై

కుదరని ఏకాభిప్రాయం

- సుప్రీంకోర్టు ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు
- ఇద్దరు న్యాయమూర్తుల మధ్య విభేదాలు
- 2023 చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- సీజేఐని ఎంపిక కమిటీ నుంచి తప్పించడంపై అభ్యంతరం

2



2

ఈగల్ ఫోర్స్‌కు

జాతీయ అవార్డు

- ఫ్లోరెస్ ద్వీపంలో 7.7 తీవ్రతతో ప్రకంపనలు
- భూమికి కేవలం 24 కిలోమీటర్ల లోతులో కేంద్రం
- ప్రకంపనల ధాటికి ఇద్దరు వ్యక్తులు మృతి
- తీర ప్రాంతాలకు అత్యవసర సునామీ హెచ్చరికలు
- 6.1 తీవ్రతతో సంభవించిన వరుస ప్రకంపనలు
- భయంతో ఇళ్లను వదిలి కొండ ప్రాంతాలకు పరుగు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు



కేటీఆర్ చరిత్ర తెలుసుకో

- బషీర్‌బాగ్ కాల్పులప్పుడు కేసీఆర్ టీడీపీలోనే ఉన్నారు
- బీఆర్ఎస్ నేతలను పవర్ స్టేషన్ల వద్దకు పంపడం రాజకీయ డ్రామా
- విద్యుత్ ఛార్జీల కోసం కేసీఆర్ పోరాడారనడం అవాస్తవం
- రైతులకు ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే
- బీఆర్ఎస్ హయాంలో డిస్కంలపై రూ.81 వేల కోట్ల అప్పులు
- విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి
- యాదాద్రి ప్రాజెక్టును నామినేషన్ పద్ధతిలో అప్పగించారు
- విద్యుత్ ప్రాజెక్టుల కాంట్రాక్టుల్లో అవినీతి
- కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

కేటీఆర్ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యుత్ అంశంపై బీఆర్ఎస్ రాజకీయ డ్రామా చేస్తోందని విమర్శించారు. ఆ పార్టీ నేతలను ఆరు బృందాలుగా పవర్ స్టేషన్ల వద్దకు పంపుతున్నారని అన్నారు. రైతులు, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందించేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. విద్యుత్ ఛార్జీల కోసం కేసీఆర్ పోరాడారని కేటీఆర్ చెప్పడం వాస్తవం కాదని చామల అన్నారు. 2000లో బషీర్‌బాగ్ కాల్పులు జరిగిన సమయంలో కేసీఆర్ టీడీపీలోనే ఉన్నారని గుర్తుచేశారు. 2001లో మిగతా 2 లో..

టార్గెట్ కేటీఆర్?

బీఆర్ఎస్ వ్యూహాన్నే రివర్స్‌లో ప్రయోగిస్తున్న సీఎం?

కీలక నియోజకవర్గాలపై రేవంత్ స్పెషల్ ఫోకస్

కేటీఆర్ ఇలాకాలో సీఎం భారీ బహిరంగ సభ

ఈ నెల 30న సిరిసిల్లకు రేవంత్‌రెడ్డి

సిరిసిల్లతో పాటు సిద్దిపేటపైనా సీఎం నజర్

వరుస సభల వెనుక రాజకీయ వ్యూహం ఏంటి?

ప్రత్యర్థుల అడ్డాలోనే సీఎం రాజకీయ సమరం

కీలక నేతల నియోజకవర్గాల్లో సభలకు ప్లాన్

సైలెంట్‌గా ఉన్న సీఎం.. ఇప్పుడు స్పీడ్ పెంచారా?

అభివృద్ధి కార్యక్రమాలతో పాటు భారీ సభలకు సన్నాహాలు

రాజకీయ ప్రత్యర్థులకు రేవంత్ కొత్త వ్యూహం?


సిరిసిల్ల సభతో మొదలుకానున్న సీఎం టూర్‌లు

"అన్ని లెక్కలు తేలుస్తా"

అన్న రేవంత్.. కార్యాచరణ మరూ

నియోజకవర్గాల వారీగా సీఎం రాజకీయ లెక్కలు

బీఆర్ఎస్ కీలక నేతల కంచుకోటలపై కాంగ్రెస్ ఫోకస్



హైదరాబాద్, (డీడీ9 వార్త):

నీవు నేర్పిన విద్యయే కదా... నీరజాక్షా అన్నట్టు తెలంగాణ సీఎం... రాజకీయ ప్రత్యర్థులతో అంటున్నారా? వాళ్ళ వ్యూహాన్నే రివర్స్‌లో వాళ్ళ మీదికే ప్రయోగిస్తున్నారా...? కీలకమైన నియోజకవర్గాల్లో బహిరంగ సభల ప్లాన్స్ అందుతో భా గమేనా?వరుస సభల వెనక వ్యూహం ఏంటి..!?

ముఖ్యమంత్రి రాజకీయ లెక్కలు ఎలా ఉన్నాయంటున్నారు?

రాజకీయ వ్యూహాలకు గట్టిగా సానపట్టే పనిలో బిజీగా ఉన్నారట తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. ముల్లును ముల్లుతోనే మిగతా 2 లో..

వినాయక నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు

- హైదరాబాద్‌లో 20 వేల మంది పోలీసులతో భద్రత
- ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రలకు ప్రత్యేక ఏర్పాట్లు
- నిమజ్జనాన్ని పర్యవేక్షించేందుకు 24 డ్రోన్లు
- 10 వేల సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం
- హుస్సేన్‌సాగర్ చుట్టూ 100 హైరైజ్ కెమెరాలతో నిఘా
- పాత, నకిలీ వీడియోలు వైరల్ చేస్తే కఠిన చర్యలు
- డీజేలు, వల్గర్ పాటలు, అసభ్య నృత్యాలపై కఠినంగా వ్యవహరిస్తాం
- చైన్ స్నాచింగ్, చోరీల నివారణకు ప్రత్యేక క్రైమ్ టీమ్‌లు
- మహిళల భద్రతకు షీటీమ్‌లతో నిఘా

హైదరాబాద్, (డీడీ9 వార్త):

హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం, శోభాయాత్రలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. పోలీసులతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. నగరంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిమజ్జనం, శోభాయాత్రలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్‌లో 20 వేల మంది పోలీసులు విధుల్లో ఉంటారని సీపీ తెలిపారు. ఇతర జిల్లాల పరిధిలో మరో 8,400 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొంటారని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ శోభాయాత్రలకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మార్గాలతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లోనూ అదనపు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిమజ్జనం, శోభాయాత్రలను పర్యవేక్షించేందుకు మిగతా 2లో..



కాంగ్రెస్ వచ్చాక కరెంట్ పోయింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు పెరిగాయని ఆరోపణ

ఎల్‌నినో కాదు.. కాంగ్‌నినో వల్లే కరెంట్ కోతలని వ్యాఖ్య


బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అద్భుతంగా నడిచిందని వెల్లడి

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని ఆరోపణ

జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవని విమర్శ

సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ

బొగ్గు ఉంటే థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఎందుకు మూసివేస్తున్నారని ప్రశ్న



హైదరాబాద్, (డీడీ9 వార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి గతంలో తాము చేసిన హెచ్చరికలకు అనుగుణంగానే మారిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తాము గతంలో చెప్పామని, ఇప్పుడు అదే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. 'కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది' అంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో మిగతా 3 లో..

రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- ఈ నెలాఖరులోగా పీఆర్‌సీ నివేదిక వచ్చే అవకాశం
- 3.46 శాతం డీఏ ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం
- మరో 2.74 శాతం డీఏ ఇచ్చేందుకు అంగీకారం
- మూడో డీఏను 3..4 నెలల్లో ఇస్తామని హామీ
- ఉద్యోగ సంఘాలతో సీఎస్ సంజయ్ జాజు సమావేశం
- పీఆర్‌సీ నివేదిక పురోగతిపై ప్రధానంగా చర్చ
- సీపీఎస్ రద్దుపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం
- వివిధ రాష్ట్రాల్లో పర్యటించనున్న కమిటీ
- ఒకటో తేదీన జీతాల చెల్లింపుతో మరో సమస్య పరిష్కారమైందన్న ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వెల్లడించారు. ఉద్యోగుల సమస్యలు, పీఆర్‌సీ నివేదిక పురోగతిపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో



పీవోకేలో పౌరులపై కాల్పులు ఆపాలి

- ఐరాస వేదికగా తస్లీమా అక్తర్
- పాకిస్థాన్ భద్రతా దళాల తీరుపై
- యూఎన్‌హెచ్ఆర్‌సీలో ఆందోళన
- శాంతియుత నిరసనలను అణచివేస్తున్నారని ఆరోపణ
- వందలాది మంది కార్యకర్తల అరెస్టు
- కీలక నేతలను నిర్బంధించారని వెల్లడి
- ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని ఆరోపణ
- హింసాత్మక ఘర్షణల్లో పలువురు మృతి
- పౌరుల హత్యలపై స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్
- సమాచార వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి
- యూఎన్‌హెచ్ఆర్‌సీ తక్షణమే జోక్యం చేసుకోవాలని పిలుపు
- జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వ్యాఖ్య



హైదరాబాద్, (డీడీ9 వార్త):

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో మానవ హక్కుల పరిస్థితిపై జమ్మూకశ్మీర్‌కు చెందిన సామాజిక కార్యకర్త తస్లీమా అక్తర్ ఐరాస వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసనలు చేస్తున్న పౌరులపై పాకిస్థాన్ భద్రతా దళాలు కాల్పులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. పౌరుల మరణాలపై మిగతా 3 లో..

జూరాలకు 3 టీఎంసీల నీరు

- విడుదలకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం
- విడతల వారీగా నీటిని విడుదల చేసేందుకు డీకే శివకుమార్ ఓకే
- జూరాల కింద నీటి అవసరాలను వివరించిన తెలంగాణ ప్రజాప్రతినిధులు
- ఉమ్మడి పాలమూరు మంత్రుల నేతృత్వంలో భేటీ
- రైతుల సమస్యలను కర్ణాటక సీఎం దృష్టికి తీసుకెళ్లిన నేతలు
- కర్ణాటక ఇరిగేషన్ అధికారులతోనూ చర్చలు
- జూరాల ఆయకట్టు అవసరాలను వివరించిన తెలంగాణ ప్రతినిధులు
- నీటి విడుదలపై సానుకూలంగా స్పందించిన కర్ణాటక ప్రభుత్వం
- విడతల వారీగా నీటిని విడుదల చేయనున్న కర్ణాటక
- జూరాల ఆయకట్టు రైతులకు ఊరట కలిగించే నిర్ణయం

హైదరాబాద్, (డీడీ9 వార్త):

తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు కర్ణాటక నుంచి 3 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. విడతల వారీగా నీటిని విడుదల చేయడానికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమ్మతి తెలిపినట్లు తెలంగాణ ప్రజాప్రతినిధులు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కర్ణాటక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాప్రతినిధులు కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులతో మరోసారి సమావేశమయ్యారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీటి లభ్యత, ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు అవసరాలు, ప్రస్తుత పరిస్థితులను ఈ సందర్భంగా వివరించారు.జూరాలపై ఆధారపడిన రైతులకు సాగునీటి అవసరాలు ఉన్నాయని, ప్రాజెక్టులో తగినంత నీరు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలంగాణ ప్రతినిధులు కర్ణాటక సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రాజెక్టు కింద సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయాలని కోరారు.

తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తిపై డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. విడతల వారీగా మొత్తం 3 టీఎంసీల నీటిని జూరాల వైపు విడుదల చేసేందుకు అంగీకారం తెలిపినట్లు నేతలు వెల్లడించారు. నీటి విడుదలకు సంబంధించి కర్ణాటక ఇరిగేషన్ అధికారులకు కూడా సీఎం సూచనలు చేసినట్లు తెలిపారు.

జూరాల ప్రాజెక్టుకు కర్ణాటక నుంచి నీరు విడుదలైతే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆయకట్టు రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం పెరగడంతో సాగునీటి అవసరాలను తీర్చేందుకు కొంత వెసులుబాటు లభించనుంది. నీటి విడుదల ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఏయే విడతల్లో ఎంత మొత్తంలో విడుదల చేస్తారనే వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించాల్సి ఉంది.



సీఈసీ, ఈసీల నియామకంపై కుదరని ఏకాభిప్రాయం

- సుప్రీంకోర్టు ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు
- ఇద్దరు న్యాయమూర్తుల మధ్య విభేదాలు
- 2023 చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- సీజేఐని ఎంపిక కమిటీ నుంచి తప్పించడంపై అభ్యంతరం
- ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రికి చోటు కల్పించిన చట్టం
- ఈసీ స్వతంత్రతపై జస్టిస్ దీపాంకర్ దత్తా ఆందోళన
- విస్తృత ధర్మాసనం అవసరమన్న జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ
- విషయాన్ని సీజేఐ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తుల నిర్ణయం
- ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు మార్గం

హైదరాబాద్, (డీడీ9 వార్త):

సీఈసీ, ఈసీల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి నివేదించాలా అనే అంశంపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చివరకు తదుపరి నిర్ణయం కోసం ఈ అంశాన్ని సీజేఐ ఎదుట ఉంచాలని ఇద్దరూ నిర్ణయించారు.


ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టం ప్రస్తుతం సవాల్ ఎదుర్కొంటోంది. ఈ చట్టం ఎంపిక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రికి స్థానం కల్పించింది. దీంతో ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేతతో పాటు ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారు.


ఈ చట్టం రాజ్యాంగబద్ధతపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మల ధర్మాసనం విచారించింది. ఐదు రోజుల పాటు వాదనలు విన్న అనంతరం ఈ కేసును విస్తృత ధర్మాసనానికి పంపాలా అనే అంశంపై ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలకు వచ్చారు. జస్టిస్ దీపాంకర్ దత్తా ఎన్నికల సంఘం స్వతంత్రత, తటస్థతపై ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు నిర్వహించాల్సిన సంస్థ నియామక ప్రక్రియలో ప్రజలకు కూడా దాని స్వతంత్రతపై నమ్మకం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. 2023 చట్టం ఆ రాజ్యాంగ ప్రమాణాలను అందుకుంటుందా అనే ప్రశ్నను లేవనెత్తారు.

ఎంపిక కమిటీలో ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రి ఉండటంపై కూడా జస్టిస్ దత్తా ప్రస్తావించారు. ప్రభుత్వంలో సామూహిక బాధ్యత అనే సూత్రం కారణంగా ప్రధాని నామినేట్ చేసిన మంత్రి ఆయనతో విభేదించే పరిస్థితి పరిమితంగా ఉంటుందని, అలాంటప్పుడు ప్రతిపక్ష నేత పాత్ర నామమాత్రంగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ వాదనకు కొంత బలం ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు.

అయితే జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ఈ అభిప్రాయాలతో విభేదించారు. ఈ వ్యవహారంలో పరిష్కరించాల్సిన కీలకమైన రాజ్యాంగపరమైన ప్రశ్నలు ఉన్నాయని, వాటిని విస్తృత ధర్మాసనం పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందువల్ల కేసును రాజ్యాంగ ధర్మాసనం ముందుకు తీసుకెళ్లడానికి తగిన కారణాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఇద్దరు న్యాయమూర్తులు విభేదించినప్పటికీ, తదుపరి ప్రక్రియపై మాత్రం ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ అంశాన్ని సీజేఐ సూర్యకాంత్ ముందుంచి, తగిన సంఖ్యలో సభ్యులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. తొలుత మరో ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి పంపితే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున నేరుగా సీజేఐ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఈ వ్యవహారం 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పు నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది. అప్పట్లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, సీజేఐతో కూడిన కమిటీ ద్వారా సీఈసీ, ఈసీల నియామకానికి మధ్యంతర వ్యవస్థను నిర్దేశించింది. అనంతరం పార్లమెంట్ 2023లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి ఆ ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రిని చేర్చింది.తాజా పరిణామంతో 2023 చట్టంలోని నియామక విధానంపై రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు మార్గం ఏర్పడింది. అయితే చట్టం రాజ్యాంగబద్ధమా, కాదా అన్న తుది నిర్ణయం మాత్రం ఇంకా వెలువడలేదు.





టార్గెట్ కేటీఆర్?

మొదటిపేజీ తరువాయి

తీయాలన్నట్టు బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి గతంలో ఆ పార్టీ అనుసరించిన వ్యూహాన్నే రివర్స్‌లో అప్లయ్ చేయాలనుకుంటున్నారా అన్న చర్చలు జరుగుతున్నాయి రాజకీయవర్గాల్లో. ప్రధానంగా ఆ పార్టీ ముఖ్యుల్ని కట్టడి చేయడానికి స్పెషల్ స్కెచ్ వేస్తున్నట్టు అంచనా వేస్తున్నారు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న సీఎం ఇప్పుడు ఆ నియోజక వర్గాలపై ఫోకస్ పెట్టడం వెనక గట్టి వ్యూహమే ఉందని అంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లకు ఈనెల 30న వెళ్ళబోతున్నారు సీఎం. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు భారీ బహిరంగ సభను నిర్వహించోతున్నారు. సిరిసిల్లతో పాటు... సిద్దిపేటకు వస్తా... అన్ని లెక్కలు తేలుస్తానంటూ ఇటీవల ప్రకటించారు ముఖ్యమంత్రి. దాంట్లో భాగంగా సిరిసిల్ల సభ తేదీ ఖరారైంది.

అలాగే... వచ్చేనెల రెండో వారంలో సిద్ధిపేటలో కూడా భారీ బహిరంగ సభ పెట్టాలనుకుంటున్నట్టు సమాచారం. అలాగే... అధికారులు అసైన్డ్ భూముల లెక్కలు తేల్చే పనిలో ఉన్నారట. ఇక ఆ తర్వాత గజ్వేల్‌లో సభ ప్లాన్ చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇలా...బీఆర్ఎస్‌లోని ముగ్గురు కీలక నాయకుల నియోజకవర్గాల్లో బహిరంగ సభలు పెట్టి అక్కడి కాంగ్రెస్ క్యాడర్‌ని యాక్టివేట్ చేసే పనిలో సీఎం ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. గతంలో బీఆర్ఎస్ కూడా... ప్రత్యర్థి పార్టీలో ఉన్న ముఖ్యమైన నాయకుల నియోజకవర్గాలపై ఎక్కువ ఫోకస్ పెట్టేది. రాజకీయంగా వాళ్లను నియోజకవర్గానికే పరిమితం చేసే



వ్యూహాన్ని అమలు చేసేది. సేమ్ అదే స్కెచ్‌ని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసే పనిలో పడ్డట్టు భావిస్తున్నాయి రాజకీయవర్గాలు. సిరిసిల్ల, సిద్ధిపేట నియోజకవర్గాల్లో అమలు చేయడంతో పాటు... కాంగ్రెస్‌లోని బలమైన నాయకులకు ఈ నియోజకవర్గాల బాధ్యతలను ఇవ్వాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

అభివృద్ధితో మొదలుపెట్టి... తర్వాత రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో ఉన్నారట. వరుసగా ఆ మూడు నియోజకవర్గాల మీద ఫోకస్ చేయటంతో పొలిటికల్ అటెన్షన్ కూడా వస్తోంది. ఈ క్రమంలో ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించిన అంశాలన్నిటిని కొలిక్కి తీసుకురావడం... తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి తలమునకలైనట్టు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది.

వినాయక నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి

ఈసారి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను కూడా వినియోగిస్తున్నట్లు సజ్జనార్ చెప్పారు. 24 డ్రోన్ల ద్వారా నిమజ్జన కార్యక్రమాలను పరిశీలిస్తామని తెలిపారు. నగరంలోని 10 వేల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామని వెల్లడించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ 100 హైరైజ్ కెమెరాలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.

వినాయక చవితి వేడుకలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో కొన్ని నకిలీ వీడియోలు వైరల్ అయ్యాయని సీపీ తెలిపారు. పాత వీడియోలను ప్రస్తుత ఘటనలకు సంబంధించినవిగా పేర్కొంటూ ప్రచారం చేయడం, ఉద్దేశపూర్వకంగా నకిలీ వీడియోలను పోస్టు చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు, సందేశాలను పరిశీలించకుండా నమ్మవద్దని సూచించారు.

గణేశ్ మండపాల వద్ద వల్గర్ పాటలు, అసభ్యకర నృత్యాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయని సజ్జనార్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలపై పోలీసులు నిఘా ఉంచుతారని చెప్పారు. నిమజ్జనం వేడుకల్లో డీజేలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. 25 క్రైమ్ విభాగాల బృందాలు నిమజ్జనం, శోభాయాత్రల విధుల్లో ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్, ఇతర చోరీలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రద్దీ ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలను గుర్తించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని సజ్జనార్ చెప్పారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడే వారిని గుర్తించేందుకు షీటీమ్‌లు రంగంలో ఉంటాయని తెలిపారు. రద్దీ ప్రాంతాలు, శోభాయాత్ర మార్గాల్లో మహిళల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు.

ఖైరతాబాద్ గణేశ్ దర్శనానికి బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని సీపీ తెలిపారు. నిమజ్జనం నేపథ్యంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో ఎల్లుండి ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని చెప్పారు. ఈ నెల 25న ప్రైవేటు బస్సులు, ఇతర ప్రైవేటు ట్రక్కులను నగరంలోకి అనుమతించబోమని వెల్లడించారు.

నిమజ్జనం, శోభాయాత్ర సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు. ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు మార్గాలను ముందుగానే తెలుసుకుని ప్రయాణాలు చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం వేడుకలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా పీఆర్‌సీ నివేదికతో పాటు డీఏలు, సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు.

పీఆర్‌సీ నివేదిక ఈ నెలాఖరు నాటికి వచ్చే అవకాశం ఉందని సీఎస్ తమకు తెలిపినట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చెప్పారు.నివేదిక అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. పీఆర్‌సీ ప్రక్రియ పూర్తయితే ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

మూడు డీఏలు ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని కోరినట్లు నేతలు తెలిపారు. ప్రస్తుతం రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఇప్పటికే 3.46 శాతం డీఏను ప్రభుత్వం ప్రకటించిందని, మరో 2.74 శాతం డీఏను ఇచ్చేందుకు అంగీకరించిందని చెప్పారు. మూడో డీఏను కూడా 3 నుంచి 4 నెలల్లో ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు వెల్లడించారు.

ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి డీఏల చెల్లింపు అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు వారు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు కరవుభత్యం అందడం అవసరమని, అందుకే పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ప్రభుత్వం రెండు డీఏలపై సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దు అంశంపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. పాత పెన్షన్ విధానం అమలుపై అధ్యయనం చేసేందుకు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పెన్షన్ విధానాలను పరిశీలించి, అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనుందని చెప్పారు.

ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకోవడాన్ని కూడా ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావించారు. గతంలో ఒకటో తేదీన జీతాలు పొందేందుకు తాము పోరాటం చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని వారు పేర్కొన్నారు.

కేటీఆర్ చరిత్ర తెలుసుకో

మొదటిపేజీ తరువాయి

టీడీపీ నుంచి కేసీఆర్ బయటకు వచ్చారని చెప్పారు. మంత్రి పదవి ఇవ్వకుండా డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చినందుకే కేసీఆర్ టీడీపీని వీడారని వ్యాఖ్యానించారు.

కేటీఆర్ చరిత్ర తెలుసుకోవాలని చామల సూచించారు. విద్యుత్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేయవద్దన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించే విధానానికి కాంగ్రెస్ పార్టీనే పునాది వేసిందని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిస్కంలపై రూ.81 వేల కోట్ల అప్పులు చేశారని చామల ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు అప్పటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు విద్యుత్ లభించే అవకాశం ఉన్నప్పటికీ ఛత్తీస్‌గఢ్‌తోనే ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని చామల అన్నారు. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై ఇప్పటికే విచారణలు, ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీకి బదులుగా సబ్ క్రిటికల్ టెక్నాలజీని ఉపయోగించారని చామల విమర్శించారు. దీనివల్ల సుమారు రూ.వెయ్యి కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపించారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును ఓపెన్ బిడ్డింగ్ లేకుండా నామినేషన్ పద్ధతిలో బీహెచ్ఈఎల్‌కు అప్పగించారని చామల ఆరోపించారు. ఈ వ్యవహారంలో కమీషన్లు తీసుకున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ ప్రాజెక్టుల కాంట్రాక్టులను నామినేషన్ పద్ధతిలో ఇచ్చి అవినీతికి పాల్పడ్డారని అన్నారు.


మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని చామల ప్రశ్నించారు. ఫామ్‌హౌస్ వ్యవహారాలను పక్కదారి పట్టించేందుకే బీఆర్ఎస్ విద్యుత్ సమస్యను తెరపైకి తెస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో ఎక్కడ, ఎంత అవినీతి జరిగిందనే వివరాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు.


ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై చర్చ జరుగుతోందని చామల అన్నారు. దాని ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలను రాజకీయంగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు.

రైతులు ఎక్కువగా వరి సాగుపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టేలా ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందని చామల తెలిపారు. రైతులకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేయొద్దని బీఆర్ఎస్‌కు సూచించారు.

రైతుల పేరుతో రాజకీయాలు చేస్తూ వారిని నష్టపరిచే విధంగా వ్యవహరించవద్దని చామల అన్నారు. విపత్తు పరిస్థితుల్లో రైతులను రెచ్చగొట్టడం సరికాదని చెప్పారు. ప్రజలు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని చామల ఆరోపించారు. ప్రజలు, రైతులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించిందని విమర్శించారు. తమకు ఓట్లు వేయలేదనే కారణంతో ప్రజలపై బీఆర్ఎస్ కక్ష పెంచుకుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన ఫైళ్లను ఒక్కొక్కటిగా బయటపెడతామని చామల హెచ్చరించారు. విద్యుత్ ప్రాజెక్టులు, కొనుగోళ్లు, కాంట్రాక్టుల్లో జరిగినట్లు తాము చెబుతున్న అవకతవకలకు సంబంధించిన అంశాలను ప్రజల ముందుంచుతామని అన్నారు. రైతులకు, ప్రజలకు నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.





ఈగల్ ఫోర్స్‌కు జాతీయ అవార్డు

- డ్రగ్స్ నియంత్రణలో టాప్
- తెలంగాణ పోలీసు శాఖకు జాతీయ స్థాయి గుర్తింపు
- ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యకు అత్యుత్తమ అవార్డు
- ఈగల్ ఫోర్స్ పనితీరును అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- 2029 డిసెంబర్ నాటికి డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం
- మాదకద్రవ్యాల నిర్మూలన అందరి సమష్టి బాధ్యత
- యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలని పిలుపు
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచన
- డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం
- 'నషా ముక్త్ భారత్' లక్ష్యానికి తెలంగాణ నుంచి బలమైన అడుగు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ దేశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ విక్రయం, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో చేపడుతున్న చర్యలకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. ఈగల్ ఫోర్స్ సాధించిన అవార్డుపై ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ మూడో జాతీయ సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అత్యుత్తమ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, ఈగల్ ఫోర్స్ పనితీరుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని సీఎం పేర్కొన్నారు. ఈ అవార్డు రాష్ట్ర పోలీసు శాఖతో పాటు తెలంగాణకు గర్వకారణమని అన్నారు.మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న విధానాలకు జాతీయ స్థాయి గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని రేవంత్‌రెడ్డి తెలిపారు. డ్రగ్స్ విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసు వ్యవస్థ సమర్థంగా పనిచేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని చెప్పారు.

డ్రగ్స్ నియంత్రణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి కుటుంబం, పాఠశాల, సంస్థ, పౌరుడి సమష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతే రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తు అని చెబుతూ వారిని డ్రగ్స్ ప్రభావం నుంచి రక్షించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని ప్రారంభ దశలోనే అడ్డుకోవడానికి ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. 'నషా ముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు తెలంగాణ నుంచి బలమైన అడుగు పడాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. 2029 డిసెంబర్ నాటికి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించే దిశగా ఈగల్ ఫోర్స్ మరింత దృఢ సంకల్పంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగించాలని అన్నారు.

యువతలో డ్రగ్స్‌పై అవగాహన పెంచడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చైతన్య కార్యక్రమాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. అక్రమ రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

సురక్షితమైన, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్‌కు లభించిన

కాంగ్రెస్ వచ్చాక కరెంట్ పోయింది

మొదటిపేజీ తరువాయి

పాటు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సరఫరాపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని, విద్యుత్ సమస్యలపై పత్రికల్లోనూ కథనాలు వచ్చాయని ఆయన అన్నారు.

పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సరిగా ఉండటం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఏ సబ్‌స్టేషన్‌లో చూసినా ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా ఉండటం లేదని వ్యాఖ్యానించారు. విద్యుత్ కోతలకు కారణం ఏమిటని ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎల్‌నినో పరిస్థితులను కారణంగా చూపుతోందని విమర్శించారు. ఎల్‌నినో వల్ల కాదని.. 'కాంగ్‌నినో' వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు ఏర్పడ్డాయని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలపైనా కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జెన్‌కోలో తగినంత బొగ్గు నిల్వలు లేవని ఆరోపించారు. సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన పేర్కొన్నారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఎందుకు మూసివేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

విద్యుత్ ఉత్పత్తిలో మరో కీలకమైన జల వనరులపైనా కేటీఆర్ ప్రస్తావించారు. నీటి లభ్యత తగ్గడంతో జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోయిందని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న సమయంలో ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

అయితే కేటీఆర్ చేసిన బొగ్గు నిల్వలు, సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న ఆరోపణలు, విద్యుత్ సరఫరా వ్యవధికి సంబంధించిన గణాంకాలను సంబంధిత అధికారిక గణాంకాలతో విడిగా ధ్రువీకరించాల్సి ఉంటుంది.

పీవోకేలో పౌరులపై కాల్పులు ఆపాలి

మొదటిపేజీ తరువాయి

స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

'అసోసియేషన్ ఆఫ్ టెర్రర్ విక్టిమ్స్ ఇన్ కశ్మీర్' తరపున పనిచేస్తున్న తస్లీమా అక్తర్.. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఇటీవల పీవోకేలో ఆర్థిక, పాలనాపరమైన సమస్యలపై శాంతియుత నిరసనలు జరిగాయని తెలిపారు.

ఈ నిరసనలను పాకిస్థాన్ ప్రభుత్వం అణచివేసిందని తస్లీమా అక్తర్ ఆరోపించారు. వందలాది మంది కార్యకర్తలను అరెస్టు చేశారని చెప్పారు. పలువురు కీలక నేతలను నిర్బంధించారని పేర్కొన్నారు. నిరసనల సమయంలో ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారని ఆరోపించారు.

నిరసనలు హింసాత్మకంగా మారిన సందర్భాల్లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తస్లీమా అక్తర్ తెలిపారు. పాకిస్థాన్ బలగాల ప్రతీకార చర్యలు, పౌరుల హత్యలను వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ ఘటనలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

పీవోకేలో సమాచార వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని ఆమె కోరారు. అక్కడి పరిస్థితులపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి సమాచార మార్పిడి అవసరమని పేర్కొన్నారు. పీవోకేలో మానవ హక్కుల పరిస్థితిపై యూఎన్‌హెచ్‌ఆర్‌సీ తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తస్లీమా అక్తర్ పేర్కొన్నారు. పీవోకే పరిస్థితులతో పోలిస్తే జమ్మూకశ్మీర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో యువతకు అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఉపాధి కల్పనతో పాటు స్థానిక వ్యాపారాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. స్మార్ట్ సిటీ కార్యక్రమాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇవి ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతమిస్తున్నాయని తెలిపారు.

ఊరట్టం గ్రామ కమిటీ అధ్యక్షులుకు అభినందనలు చెప్పిన మంత్రి సీతక్క

- **మేడారంలో వివిధ రకాల అభివృద్ధి పనులు పరిశీలన నిమ్మితం పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క పర్యటించారు**

తాడ్వాయి డిడి9 వార్త

తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ నుండి కొత్తగా ఎన్నుకున్న గ్రామ కమిటీ అధ్యక్షులు చర్ప అఖిల్ ని, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గొంది మనోజ్ కుమార్ ని, మేడారం యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బత్తిని తరుణ్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, ఉప సర్పంచ్ కాక రంజిత్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గొంది సరిత యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చర్ప వీరమోహన్ రావు, మండలం నాయకులు చర్ప చంద్రశేఖర్ రావు, యూత్ నాయకులు జంపన్న తదితరులు పాల్గొన్నారు



శ్రీ రామ సేన వినాయకుడి వద్ద కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 23: (డిడి 9 వార్త న్యూస్):

బోథ్ పట్టణంలోని మైసమ్మ గల్లీలో ఏర్పాటు చేసిన శ్రీ రామ సేన వినాయకుడి వద్ద కాంగ్రెస్ నాయకులు గణపతి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ మండల అధ్యక్షులు మేరుగు భోజన్న, మండల ప్రధాన కార్యదర్శి అబూద్, సిరిపురం చందు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు, గల్లీ ఆడపడుచులు కాంగ్రెస్ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.

మేరుగు భోజన్న
బోథ్ మండల అధ్యక్షులు
కాంగ్రెస్ పార్టీ



కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాక రైతాంగం కన్నీళ్లు పెడుతోంది

- **నీళ్లు ఉన్నా రైతులకు సాగునీరు అందడం లేదన్న హరీశ్ రావు**
- **కేఎల్ఐ మోటార్లను పూర్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్**
- **గోదావరి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శ**
- **288 టీఎంసీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**

హైదరాబాద్, (డిడీ9 వార్త):

నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకవర్గాల చేతగానితనం వల్లే రైతాంగం కన్నీళ్లు పెట్టాల్సిన పరిస్థితి దాపురించిందని, నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ ఎత్తిపోయకుండా 'క్రాప్ హాలిడే' పేరిట రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ప్రకృతి లేదా కాలం తెచ్చిన కరువు కాదని, కేవలం కాంగ్రెస్ పాలకులు తెచ్చిన 'కృత్రిమ కరువు' అని ఆయన అభివర్ణించారు. గత ముప్పై ఏళ్లలో పూర్తికాని ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పరుగులు పెట్టించి, ఆయకట్టును 26 వేల ఎకరాల నుంచి ఏకంగా ఆరున్నర లక్షల ఎకరాలకు పెంచిందని గుర్తుచేశారు.

నీళ్లు ఉన్నా ఎత్తిపోతల నిలిపివేత.. గురుదక్షిణ చెల్లిస్తున్నారా?

కేఎల్ఐ (KLI) ప్రాజెక్టులో మొత్తం 5 మోటార్లు ఉంటే కేవలం ఒకటి లేదా రెండు, మహా అయితే మూడు మోటార్లను మాత్రమే రోజుకు 8 గంటలు నడిపిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. మూడు మోటార్లను 24 గంటల పాటు నిరంతరాయంగా నడిపిస్తే పాలమూరు జిల్లాకు ప్రతిరోజూ 2,400 క్యూసెక్కుల నీటిని అందించవచ్చని, కానీ కేవలం 800 క్యూసెక్కుల నీటితో సరిపెడుతున్నారని విమర్శించారు. 4,000 క్యూసెక్కుల నీటిని తీసుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ, శ్రీశైలంలో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ నీటిని ఎందుకు ఎత్తడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు 800 కిలోమీటర్ల దూరం నీళ్లను తీసుకెళ్లి కుప్పంలో పారిస్తుంటే, మన సీఎం మాత్రం సొంత జిల్లాకు నీళ్లు పారించలేకపోతున్నారని, తన రాజకీయ గురువుకు తక్కువ పడకూడదనే ఉద్దేశంతోనే ఇలా 'గురుదక్షిణ' చెల్లిస్తున్నారా అని ఎద్దేవా చేశారు.

గోదావరి ప్రాజెక్టుల నిర్లక్ష్యం.. బాహుబలి మోటార్ల నిర్వహణ లోపం

కృష్ణా నదినే కాకుండా గోదావరి జలాల విషయంలోనూ ప్రభుత్వం ఇదే రకమైన అజ్ఞానాన్ని ప్రదర్శిస్తోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమ్మక్క బ్యారేజ్ నిర్మించి ఏడాదిలో 365 రోజులు నీళ్లు ఎత్తిపోశామని వివరించారు. దేవాదుల వద్ద రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే నీటిని ఎత్తడం వల్ల వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అర టీఎంసీ నీటిని ఎత్తిపోస్తే వరంగల్ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. కేసీఆర్ హయాంలో 145 మెగావాట్ల బాహుబలి మోటార్లను ప్రారంభించి, రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి 50 టీఎంసీల సామర్థ్యంతో నాలుగు రిజర్వాయర్లు నిర్మించి ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. ప్యాకేజీ3లో 33 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనిని పూర్తి చేయకపోవడం వల్ల 50 టీఎంసీల నీటిని కోల్పోయామని విమర్శించారు. అలాగే పెద్ద మోటార్లను తరచూ ఆన్ , ఆఫ్ చేయకూడదని నిపుణులు హెచ్చరించినప్పటికీ వినిపించుకోకపోవడం వల్లే ఇప్పటికే ఒక మోటార్ కాలిపోయిందని, ప్యాకేజీ3 పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి కరివెన వరకు రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.

288 టీఎంసీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆచరణ సాధ్యం కాని మాటలు చెబుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. వాస్తవంగా 8.8 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తిపోసి, ఏకంగా 88 టీఎంసీలు ఎత్తామని అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నదిలో తెలంగాణకు ఉన్న 34 శాతం తాత్కాలిక వాటాను ట్రిబ్యునల్ ద్వారా దక్కించుకోలేక, కేవలం 24 నుండి 25 శాతం మాత్రమే వాడుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసలు 288 టీఎంసీల నీటిని ఎక్కడ, ఎలా వాడిందో ప్రజలకు స్పష్టతనిస్తూ తక్షణమే శ్వేతపత్రం (White Paper) విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద క్రాప్ హాలిడే ప్రకటించడం ద్వారా పాలమూరు, నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రజలను దారుణంగా వంచించారని హరీశ్ రావు స్పష్టం చేశారు.



వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి - రైతుల పంట నిల్వకు భరోసా.

- **తాడ్వాయిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాముకు శంకుస్థాపన.**
- **ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలి.**
- **గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారులు.**
- **రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

తాడ్వాయిడిడి9 వార్త

రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత నిల్వ సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతన్నకు అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాము నిర్మాణానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండల రైతులకు ఉపయోగపడేలా భారీ సామర్థ్యంతో గోదాము నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రహదారులపై ఆరబెట్టాల్సి వస్తోందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిల్వ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు.

తాడ్వాయి మండలంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మరో గోదాము నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణంతో పాటు పంట దిగుబడులు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నిర్మించనున్న గోదాము తాడ్వాయి మండల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని చెప్పారు.

అక్టోబర్ నుంచి నిర్మాణ పనులకు అనుకూలమైన సమయం ప్రారంభమవుతున్నందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలానికి ముందే గోదాము నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. గిడ్డంగుల సంస్థ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

గిరిజన ఆవాసాలు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇటీవల గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారుల నిర్మాణానికి సుమారు 50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో ఎస్సీ కాలనీలకు నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఎస్టీ కాలనీల్లోనూ పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గూడాల్లో ఇంటింటికీ వెలుగులు అందించేందుకు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వచ్చే పది రోజుల్లో ప్రారంభించి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పర్యావరణానికి, అటవీ జంతువులకు ఇబ్బంది కలగకుండా గిరిజన ఆవాసాల్లో తాగునీరు, రాత్రిపూట వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

మహిళా సంఘాలు ముందుకొస్తే ఐదు నుంచి పది ఎకరాల విస్తీర్ణంలో సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం లభించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల వారీగా 50 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూముల్లో పనులు, జల సంరక్షణ గుంతలు, ఇంకుడు గుంతలు, బోర్ల వద్ద నీటి పునరుద్ధరణ నిర్మాణాలు, ఇంటి ఆవరణ ప్రహరీలు వంటి ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య, తాడ్వాయి మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు , మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






ఈఎంఆర్ఎస్ లో హోమియో వైద్య శిబిరం..ఆయుష్ పై అవగాహన

చర్ల, సెప్టెంబర్ 23 (డిడి 9 వార్త)

జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చర్ల హోమియో వైద్యురాలు డాక్టర్ పూజ ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశాలలో ఉచిత హోమియో వైద్య శిబిరంతో పాటు ఆయుష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా హోమియో మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుష్ (AYUSH) గురించి వివరిస్తున్నానన్నారు. ఆయుష్ (AYUSH) అనగా ఆయుర్వేద, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి అని, ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యత ఏమిటంటే ఇవి ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా మన శరీర రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధిని మూలం నుండే నయం చేస్తాయని, ముఖ్యంగా విద్యార్థులకు, మహిళలకు ఇవి ఎంతో మేలు చేస్తాయన్నారు. అనంతరం బాలికలకు దీనిపై ప్రత్యేక అవగాహన కల్పించారు. స్త్రీల సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత బాలికలకు యుక్తవయస్సులో వచ్చే నెలసరి సమస్యల గురించి భయపడవద్దని,పరిశుభ్రమైన శానిటరీ ప్యాడ్స్ వాడాలని, ఎవరితోనైనా చెప్పుకోవడానికి సిగ్గుపడవద్దన్నారు. మీ లక్ష్యం చదువు పై, మీ భవిష్యత్తు పై పెట్టాలని, ఏదైనా ఇబ్బంది ఉంటే తల్లిదండ్రులకు, టీచర్లకు, ఆశా వర్కర్లకు, వైద్యులకు చెప్పండి అంతే కాని అపోహలతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. దీనితోపాటు మానసిక సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, పరీక్షల సమయంలో భయం, ఒత్తిడి, ఆందోళన సహజం కనుక ఒంటరిగా బాధపడవద్దని, యోగా, ధ్యానం చేయాలని మానసిక సమస్య అంటే పిచ్చి కాదని, అది కూడా ఒక ఆరోగ్య సమస్యేనని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



దశ దిన కర్మలకు హాజరైన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

- **మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ అల్లుడు గౌరబోయిన మనోహర్ దశ దిన కర్మలకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క**
- **బాధిత కుటుంబానికి అండగా మంత్రీ సీతక్క**

తాడ్వాయిDD9 వార్త

తాడ్వాయి మండలం , గంగారాం గ్రామానికి చెందిన గౌరబోయిన మనోహర్ గారు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి , వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి , ఆర్థిక సాయం అందించి , ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , మాజీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య , గంగారాం సర్పంచ్ , ములుగు జిల్లా నాయకులు ఎర్ర బెల్లి మనోజ్ కుమార్ , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , మాజీ ఎంపీటీసీ ఇర్సవ ట్ల నారాయణ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బిసి సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పురుషోత్తం నారాయణ , వంగరి సదానందం , మల్లూరు ఆలయ డైరెక్టర్ పల్నాటి సత్యం , శనిగరపు చిరంజీవి , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు





ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరిలో
ఘనంగా గణేష్ నిమజ్జనం..!

- **నిమజ్జనానికి భారీ భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు..**
- **ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కాకులమర్రి దంపతులు..**

ఏటూరునాగారం, క్రైం, డి డి 9 వార్త, సెప్టెంబర్ 23

వినాయక చవితి సందర్భంగా ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏటూరునాగారం మండలంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి.తొమ్మిది రోజుల పాటు గ్రామంలోని వివిధ వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు సంబరాలు చేసుకున్నారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు సమర్పించారు.గ్రామాలు, మండపాలు వినాయక నామస్మరణతో సందడిగా మారాయి. తొమ్మిది రోజుల ఉత్సవాలు ముగియడంతో బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమానికి అధికారులు, పోలీసులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముళ్ల కట్ట గోదావరి వంతెన వద్ద గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు...

గోదావరి నదిలో నిమజ్జన ప్రాంతాన్ని ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత-లక్ష్మణ్ బాబు దంపతులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.నిమజ్జన సమయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి ప్రవాహం దృష్ట్యా పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు.నిమజ్జన ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి, భక్తుల రాకపోకలను పర్యవేక్షించారు.

పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన...

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు,తుత్తుమ మల్లారెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్,ఎం.డి. వలీ బాబా,కర్ర రవీందర్,గండేపల్లి నరసయ్య, కాకులమర్రి భాస్కర్ బాబు, కార్యదర్శి జనార్ధన్, అరుణమ్మతో పాటు స్థానిక పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం ,పోలీసుల భద్రతా చర్యల నడుమ గణనాథుడిని గోదావరి గంగమ్మ ఒడికి సాగనంపారు.



ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..


- **గోవింద సురేష్ ఏకగ్రీవం కాగా**
- **ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా జినక రమేష్**
- **పటిష్ఠంగా నూతన కార్యవర్గం ఏర్పాటు**
- **గ్రామ శాఖల ప్రతినిధుల సమక్షంలో కమిటీ ప్రకటన**
- **దళితుల హక్కుల కోసం పనిచేస్తాం:కార్యదర్శులు గా గొర్రెపాటి శ్రీశైలం**
- **ఎమ్మార్పీఎస్‌కు నూతన సారథ్యం**

తిరుమలాయపాలెం, , డి డి 9 వార్త :

మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మండల మహాసభకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి చింతిరాల నాగభూషణం అధ్యక్షత వహించారు. మండల అధ్యక్షుడిగా గోవింద సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇన్‌చార్జి కందికట్ల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు సురుగంటి అంజయ్య మాదిగ తదితరుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు.

నూతన కార్యవర్గం

అధికార ప్రతినిధిగా ఉడుగు మధును, ఉపాధ్యక్షులుగా మాగి వెంకన్న, జినక మల్లయ్యను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా ధర్మపురి చంటి, గొర్రెపాటి శ్రీశైలంను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా రాయిండ్ల వినోద్, గొర్రెపాటి లింగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడిగా జినక రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు. సీనియర్ నాయకుడు పగిడిపల్లి బాబు మాట్లాడుతూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షురాలు సైదాబీ నూతన కమిటీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని తెలిపారు. దళితుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, మండలంలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



ములుగు అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్..!

- **పట్టణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి..**
- **ప్రతి వార్డులో రోడ్లు,డ్రైనేజీ, తాగునీటి సదుపాయాల కల్పనకు చర్యలు**
- **రూ.15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ప్రతిపాదనలు**
- **యువతలో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం**
- **రామప్ప,మల్లూరు,మేడారం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు**
- **పర్యాటక,వైద్య,రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు**



ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త:

ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా-శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు.పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తూ,గ్రామీణ ప్రాంతాల్లోనూ రహదారులు, తాగునీరు,పారిశుద్ధ్యం,రవాణా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు.

రూ.5.95 కోట్లతో ఈస్ట్ రోడ్డు ప్రారంభం...

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు లక్ష్మీనగర్‌లో పంచాయతీరాజ్ శాఖ నిధులు రూ.5.95 కోట్లతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బృందావనం కాలనీ,లక్ష్మీనగర్ ప్రాంతాల్లో నివాసాలు విస్తరిస్తున్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గతంలో మంజూరైన రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.

మున్సిపాలిటీగా మారిన తర్వాత పెరిగిన అవసరాలకు కొత్త ప్రతిపాదనలు సిద్ధం....

ములుగు గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో మంజూరైన అభివృద్ధి పనులతో పాటు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత పెరిగిన పట్టణ అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ప్రతి వార్డులో అవసరమైన రహదారులు, మురుగునీటి కాలువలు,తాగునీటి సదుపాయాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి ట్యాంకులు,తోపుకుంట మినీ ట్యాంక్‌బండ్,అంతర్గత రహదారులు, స్మశానవాటిక అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం సమర్పించిన వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఆయా పనులకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులకు సూచించారు.

యువత కోసం రూ.15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం....

ములుగులోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.క్రీడాకారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని, జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రామప్ప–మల్లూరు పర్యాటక అభివృద్ధికి బాటలు.....

ములుగు జిల్లాలో పర్యాటక రంగానికి ఉన్న అపార అవకాశాలను వినియోగించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మల్లూరు క్షేత్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను నిర్మాణ నిపుణులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర అంచనాలు రూపొందించనున్నట్లు తెలిపారు.భక్తులు,పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేడారంలో 30 పడకల ఆసుపత్రి....

సమ్మక్క-సారలమ్మ క్షేత్రం మేడారంలో భక్తులు ,స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. రహదారులు-భవనాల శాఖ అతిథిగృహం,అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు దిశగా కూడా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జాతర సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మేడారంలో మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి మండలంలో 5 ఎకరాల్లో ధాన్యం గోదాం....

రైతుల ధాన్యం నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రతి మండలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి వ్యవసాయ శాఖకు నివేదికలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. ప్రతిపాదనల పరిశీలన అనంతరం గోదాముల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

మారుమూల గ్రామాలకు రహదారులు,తాగునీటికి ప్రాధాన్యం..

మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే రోడ్లతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు,నీటి ట్యాంకుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీతక్క తెలిపారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా,తాగునీటి వసతులు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

నాణ్యతతో,వేగంగా పనులు పూర్తి చేయాలి..

జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై సూచనలు,సలహాలు అందించాలని తెలిపారు.మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ బానోత్ రవిచందర్,స్థానిక కౌన్సిలర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు నిలిచిపోయాయి

- **రేవంత్‌రెడ్డి సర్కార్‌పై రేగా కాంతారావు విమర్శలు**
- **గుండాలలో పర్యటించిన బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు – పలు కుటుంబాలకు పరామర్శ**



గుండాల, సెప్టెంబర్ 23 (డీడీ9 వార్త):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. బుధవారం గుండాల మండలంలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అనేక చోట్ల నిలిచిపోయాయని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రేగా కాంతారావు ఆరోపించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, అప్పుడు అన్ని విషయాలపై లెక్కలు తేలుస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

మండల కేంద్రంలోని ఐదు వినాయక మండపాలను రేగా కాంతారావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాలతో సన్మానించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

రేగా కాంతారావు సమక్షంలో టీజేఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పలువురు కార్యకర్తలు, నాయకులు కూడా బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

పలు కుటుంబాలకు పరామర్శ

అనంతరం బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రాము తండ్రి రామయ్య ఏడాది మాసిక కార్యక్రమానికి రేగా కాంతారావు హాజరయ్యారు. అనారోగ్యంతో మృతి చెందిన బొబ్బిలి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనారోగ్యం నుంచి కోలుకున్న బొబ్బిలి అరుణను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.


సాయినపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ బొమ్మెర లక్ష్మి మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని కూడా రేగా కాంతారావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరస్వామి, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, వట్టం రవి, సయ్యద్ అజ్జు, అటికం నాగేశ్వరరావు, తాటి కృష్ణ, లక్ష్మీనారాయణ, గడ్డం రమేష్, నీట్ట రాములు, రాంబాబు, బండారి రాజు, వెంకన్న, మహేందర్, శోభన్‌బాబు, సుధాకర్, లక్ష్మయ్య, బాలు, భూపెళ్లి లలిత, చేబోతు గాయత్రి, రాజకుమారి, చంద్రకళ, శ్రీను, రవి, పద్మారావు, సతీష్, ప్రమోద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత సందడితో స్నేహ గణేష్ మండలి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: (డిడి 9 వార్త న్యూస్):

బోథ్ మండల కేంద్రంలోని సిటిజన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన స్నేహ గణేష్ మండలి సభ్యులు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు మహిళామణుల కోసం ముగ్గుల కార్యక్రమాన్ని నిర్వహించగా, రెండవ రోజు కోలాటం, మూడవ రోజు కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టారు. 4వరోజు 108 నైవేధ్యాలు,5వ రోజు భజన బృందాలచే ఆధ్యాత్మిక గీతాల ఆలాపన, 6వ రోజు విద్యార్థుల కోసం చిత్రలేఖనం,వ్యాసరచన, 7వరోజుఅంత్యాక్షరి,8వ రోజు ఇరుముడి సినిమా ప్రదర్శన 9వ రోజు నృత్య ప్రదర్శన,10వ,రోజు పాటల పోటీ,11వ రోజు బహుమతులుప్రదానోత్సవం,12వ,రోజు అన్నందానం,13వ,రోజు లడ్డు వేలం పాట, గణేష్ శోభ యాత్రపురవీధుల్లోనిర్వహించనున్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్య స్నేహాభావం,ప్రేమ,ఐక్యతను చాటుతాయని స్నేహ గణేష్ కమిటీ సభ్యులు తెలిపారు.



పి ఆర్ టి యు ములుగు మండల శాఖ అధ్యక్షుని గా ముకుంద రెడ్డి ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్



డీ డీ 9 వార్త. ములుగు :

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా స్థానికొమ్ము ముకుంద రెడ్డి గారు ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి శివప్రసాద్ గారు అసోసియేట్ అధ్యక్షుడిగా భూక్య సోమనాయక్ గారు గారు మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా ఉదయశ్రీ గారు ఉపాధ్యక్షులుగా మద నోహన్ గారు యాదయ్య గారు మహిళా ఉపాధ్యక్షు రాళ్లుగా శ్రీలత , లవనిక గార్లు కార్యదర్శులుగా ఫణిందర్ గారు విద్యాసాగర్ గారు మహిళా కార్యదర్శిలుగా గాయత్రి దేవి గారు భారతి గారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఇట్టి ఎన్నికలకు ముఖ్య అతిథులుగా గౌరవ మాజీ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ గారు కాసర్ల రమేష్ గారు జిల్లా రథసారథులు వేం యాకుబ్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం గారు మాజీ ములుగు మండల అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి గారు కంచు ప్రభాకర్ గారు ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య గారు గుండబోయిన మల్లయ్య గారు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన అడ్డుచెర్ల రాజయ్య గారు కమలాకర్ గారు, ఎస్ ఎన్ చారి గారు, ఆంగోతు రాజుగారు, రవీందర్ రెడ్డి గారు విజయేందర్ గారు సూర్యనారాయణ గారు,గోవిందరావుపేట మండల అధ్యక్షులు నాగేశ్వరరావు గారు,ప్రధాన కార్యదర్శి తులసీరామ్ గారు రాష్ట్ర,జిల్లా మండల బాధ్యులు మరియు గౌరవ ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేం యాకోబు రెడ్డి గారు 50% ఫిట్మెంట్తో తక్షణమే పిఆర్సి ప్రకటించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పెండింగ్ డి ఈ లను విడుదల చేయాలని జిపిఎఫ్ డిఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తదితర డిమాండ్లు చేసినారు.

మొరుమూరులో ఘనంగా లడ్డూ పట్టా కార్యక్రమం

- **లడ్డూ పట్టాలో ములకల నరేష్‌కు రూ.7,501.. మడకం చిలకమ్మకు రూ.5,116**

వాజేడు, సెప్టెంబర్ 23 (డీడీ9 వార్త):

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో లడ్డూ పట్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములకల నరేష్ రూ.7,501 లడ్డూ పట్టాను దక్కించుకోగా, మడకం చిలకమ్మ రూ.5,116కు చెంబు, కొబ్బరికాయను దక్కించుకున్నారు.

కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కుర్సం రాంబాబు, నక్క నర్సింహారావు, కుర్సం మురళి, గ్రామ సర్పంచ్ మడకం సుభద్ర, మాజీ వైస్ ఎంపీపీ సాయి దేవి పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు ఆది బాబు, నక్క చంద్రశేఖర్, కుర్సం గణేష్, ముత్తబోయిన మహేష్, మోడెమ్ సతీష్, తాటి రవీందర్, తెల్లం శివ, పాయం రాజు, తాటి బాలకృష్ణ, సొర్లం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





నీరజా జువెలరీ అధినేత కంచర్ల శ్రీనివాస్‌కు వినాయకుడి లడ్డూ.

- **రూ.3 లక్షల 47 వేల 116లకు లడ్డూను దక్కించుకున్న కంచర్ల శ్రీనివాస్.**

మణుగూరు. (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బంగారు వెండి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి చేతిలోని లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలంపాట ఉత్సాహభరితంగా సాగింది .ఈ వేలంపాటలో నీరజా జువెలరీ అధినేత కంచర్ల శ్రీనివాస్ రూ.3,47,116లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వేలంపాటలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ జువెలరీ అధినేత దుగ్గి సతీష్, కంచర్ల శ్రీనివాస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చివరకు కంచర్ల శ్రీనివాస్ అత్యధికంగా రూ.3 లక్షల 47 వేల 116లు పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బంగారు వెండి వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న కంచర్ల శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



మారెళ్లపాడు లిఫ్ట్ తో..రైతుల కల సాకారం.

- **పినపాక నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భరోసా..**
- **కొన్ని వేల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం.**

మణుగూరు. సెప్టెంబర్ 23(డి డి 9వార్త)





పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం విజయవంతంగా జరిగింది. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా పూర్తయిన ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొన్ని వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం కలగనుంది. దీంతో అశ్వాపురం మండలంతో పాటు పినపాక నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భరోసా మరింత బలోపేతం కానుంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, కలెక్టర్, సబ్ కలెక్టర్, DFO, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఇరిగేషన్ శాఖ అధికారులు CE. శ్రీనివాస్ రెడ్డి, SE. మహేశ్వరరావు, EE. తెల్లం వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం పినపాక నియోజకవర్గ రైతాంగానికి ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న సాగునీటి కల నేడు సాకారం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ అందుబాటులోకి రావడంతో అశ్వాపురం మండలంతో పాటు పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీటి భరోసా మరింత బలోపేతం కానుందని పేర్కొన్నారు.



మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ అందుబాటులోకి రావడంతో కొన్ని వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం కలగనుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు తెలిపారు. దీనివల్ల రైతులు సాగు కోసం వర్షాలపై ఆధారపడే పరిస్థితి తగ్గడంతో పాటు సాగు విస్తీర్ణం పెరిగి, పంటల ఉత్పత్తి పెరిగే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. రైతులకు సాగునీటి భరోసా కలగడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఏర్పడటంతో పినపాక నియోజకవర్గంలోని రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అశ్వాపురం మండలంలోని ఆయకట్టు భూములకు సాగునీటి లభ్యత పెరగడంతో రైతులు మరింత విస్తృతంగా వ్యవసాయం చేసుకునే అవకాశం కలుగుతుందని, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సాగునీటి వసతులను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న సాగునీటి కల సాకారం కావడంతో అశ్వాపురం మండలంతో పాటు పినపాక నియోజకవర్గ రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభంతో రైతుల పొలాలకు నీరు, వ్యవసాయానికి బలం, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభించే పరిస్థితి ఏర్పడింది.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్లాస్టిక్ రహిత లక్ష్మీపురం దిశగా అడుగులు

- **క్లాత్ బ్యాగ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

మణుగూరు. (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం లోని లక్ష్మీపురం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా, స్వచ్ఛ లక్ష్మీపురంగా తీర్చిదిద్దడంతో పాటు ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి క్లాత్ బ్యాగ్ ను అభివృద్ధి ప్రదాత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా క్లాత్ బ్యాగ్‌ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. లక్ష్మీపురం గ్రామాన్ని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిపేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా క్లాత్ బ్యాగులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి సంస్థ నుంచి జెన్‌కోకు బొగ్గు సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ..

- **బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిటిపిఎస్ గేట్ ముందు మహాధర్నా..**
- **ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్న పువ్వాడ అజయ్ కుమార్.**

మణుగూరు. (డి డి 9వార్త)





బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జెన్కో ప్లాంట్ ల ముందు BRS పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. గురువారం (24.09.26) ఉదయం 9 గంటలకు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (BTPS) గేటు ముందు మహాధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా హాజరై, ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

కావున ఈ మహాధర్నా కార్యక్రమానికి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, PACS అధ్యక్షులు, మాజీ రైతు బంధు కన్వీనర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, TBGKS నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మహిళ నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, SC,ST, BC, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో గురువారం ఉదయం 9 గంటలకు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (BTPS) గేటు వద్దకు చేరుకుని మహాధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రేగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

కన్నాయిగూడెం(డిడి9 వార్త)

కన్నాయి గూడెం మండలంలోని గుర్రేవుల గ్రామం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వాసం పెళ్లి ప్రశాంత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు పూజలు చెయ్యడం జరిగింది బుధవారం రోజున అంగరంగ వైభవంగా పాటలతో వాడ వాడలా గణేశుడు కొలువు తీరాడు భక్తులు పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు కొబ్బరికాయ కొట్టారు. మా గల్లీ ఓ గణపతి మళ్లీ రావాలి గణపతి అంటూ పాటలతో గణపయ్య ఊరేగాడు తొమ్మిది రోజులు పూజలతో దీక్ష కంకణం కట్టుకొని గణపతి మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గణపయ్యకు పూజలు జరిపించిన అంబేద్కర్ యువజన సంఘంకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపినారు గుర్రేవుల గ్రామంలో వాడ వాడల్లో తిరిగి గోదారి వద్ద బుధవారం రోజున గణేషుడిని నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముందుండి నడిపించిన పెద్దలు సర్పంచ్, వార్డ్ నెంబర్లు, గ్రామ పెద్దలు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులను అభినందించారు



మైనార్టీ విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వినతి

ఆర్మూర్, సెప్టెంబర్ 23 (డీడీ 9 వార్త):

ఆర్మూర్ నియోజకవర్గంలో మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను బాలికలకు, బాలురకు వేర్వేరుగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కోరారు.

ఈ మేరకు బుధవారం తెలంగాణ సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాలికలు, బాలుర కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు హాస్టల్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్మూర్ నియోజకవర్గంలోని మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తే వారి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మైనార్టీ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అలాగే మైనార్టీల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించి, అంశాలను పరిశీలించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.







బుజ్జి బుజ్జి గణపయ్య బుజ్జి గణపయ్య..మళ్లీ రావయ్య....!

- **తొమ్మిది రోజుల భక్తి సంబరాలకు ముగింపు పలుకుతూ గణపయ్యకు ఘన వీడ్కోలు పలికారు.**
- **డప్పుల మోతలు..భక్తుల నృత్యాలు.. నామస్మరణలతో నిమజ్జన వేడుకలు అంబరాన్నంటాయి.**
- **వాడవాడలా కొలిచిన గణనాథుడిని గంగమ్మ ఒడికి భక్తిశ్రద్ధలతో సాగనంపారు.**
- **భక్తుల హృదయాల్లో కొలువైన గణపయ్యను ఆనందబాష్పాలతో వీడ్కోలు పలికారు.**
- **గణపతి బప్పా మోరియా నినాదాలతో యువత,చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొన్నారు.**

శాయంపేట, సెప్టెంబర్ 23,డి డి 9వార్త

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గ్రామ గ్రామాన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.వినాయక చవితి నుంచి తొమ్మిది రోజుల పాటు వివిధ మండపాల్లో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహిస్తూ భక్తులు గణనాథుడిని కొలిచారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో యువత, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొన్నారు.

కొప్పుల లో భక్తి,సందడి తో నిమజ్జన శోభాయాత్ర...

శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో తొమ్మిది రోజుల పూజల అనంతరం బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి.ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.నిమజ్జనానికి సిద్ధం చేసిన గణనాథుడిని పూలతో,విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.అనంతరం భక్తులు గణపయ్యకు ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు.గణనాథుడిని ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తీసుకెళ్లారు.శోభాయాత్ర ముందుకు సాగుతున్న కొద్దీ గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.డప్పుల మోతలు,తీన్మార్ నృత్యాలు,గణేష్ నామస్మరణలు,జై గణేశ్ నినాదాలతో కొప్పుల గ్రామ వీధులు మార్మోగాయి. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేయగా..చిన్నారులు, మహిళలు భక్తి శ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. "బుజ్జి బుజ్జి గణపయ్య.. బొజ్జ గణపయ్య.. శరణాలయ్య.. మళ్లీ వచ్చే దాకా మా పిల్లా పాపలను సల్లంగా చూడయ్య" అంటూ భక్తులు చేసిన నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి.గణపయ్యకు వీడ్కోలు పలికే సమయంలో భక్తులు భావోద్వేగానికి లోనయ్యారు.

ఆనందోత్సాహాల మధ్య.. కన్నీటి వీడ్కోలు

తొమ్మిది రోజుల పాటు తమను, తమ కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకుంటూ పూజలందుకున్న గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చే వేళ భక్తుల కళ్లలో కన్నీళ్లు కనిపించాయి.వచ్చే ఏడాది మళ్లీ రావాలని,తమ పిల్లా పాపలను సుఖసంతోషాలతో చూడాలని వేడుకుంటూ గణనాథుడికి ఆప్యాయంగా వీడ్కోలు పలికారు. వాడవాడలా కొలిచిన విఘ్నేశ్వరుడి నిమజ్జనంతో గ్రామాల్లో పండుగ సందడి ముగిసినా..గణపయ్య నామస్మరణలు, భక్తుల హృదయాల్లో నిండిన ఆధ్యాత్మిక భావన మాత్రం చిరస్థాయిగా నిలిచింది. భక్తుల ఉత్సాహం,యువత సందడి, చిన్నారుల కేరింతల మధ్య నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి."మళ్లీ రావయ్య గణపయ్య.. బుజ్జి బుజ్జి గణపయ్య.బుజ్జి గణపయ్య " అంటూ భక్తుల నినాదాల మధ్య గణనాథుడిని గంగమ్మ ఒడికి సాగనంపారు.











పిల్లల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- **బోథ్ మండలంలోని అన్ని పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాలి**
- **కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి – బోథ్**
- **అలపాటి అచ్యుతానంద రెడ్డి**

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం; సెప్టెంబర్ 23: (డిడి 9 వార్త న్యూస్):

బోథ్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుతానంద రెడ్డి కోరారు.చిన్నపిల్లలను కొట్టడం, బెదిరించడం, అవమానించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని అన్నారు. ముఖ్యంగా ప్రాథమిక తరగతుల పిల్లలను ప్రేమతో, ఓర్పుతో బోధిస్తూ, వారి ఆత్మవిశ్వాసం, మానసిక వికాసానికి అనుకూలమైన వాతావరణాన్ని పాఠశాలలు కల్పించాలని ఒక ఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందించకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బోథ్ మండలంలోని ప్రతి పాఠశాలలో శాశ్వతమైన పిల్లల భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.

పిల్లలపై శారీరక శిక్షలు, బెదిరింపులు, అవమానకర ప్రవర్తనను పూర్తిగా అరికట్టి, ప్రతి పాఠశాలలో "చైల్డ్ సేఫ్టీ కమిటీ" , ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలి. క్రమం తప్పకుండా "పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్" నిర్వహిస్తూ పిల్లల చదువు, భద్రత, మానసిక స్థితిపై చర్చించాలి. ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలు, అవసరమైన వెరిఫికేషన్‌ను పర్యవేక్షించడంతో పాటు, సీసీటీవీ, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలాల భద్రతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాల అమలును పర్యవేక్షించడంతో పాటు, పిల్లల మానసిక ఆరోగ్యం మరియు కౌన్సిలింగ్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

పిల్లలను పాఠశాలకు పంపినంత మాత్రాన తల్లిదండ్రుల బాధ్యత పూర్తికాదని, వారు సురక్షితంగా, సంతోషంగా, గౌరవంగా చదువుతున్నారా అనే విషయాన్ని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

108 రకాల వంటకాలతో గణనాథునికి నైవేద్యం

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 23: (డిడి నైన్ వార్త న్యూస్):



ఈరోజు బోత్ మండలంలోని స్థానిక శ్రీ మిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుడికి 108 రకాల వంటకాలతో మహా నైవేద్యాన్ని సమర్పించారు. భక్తిశ్రద్ధలతో వివిధ రకాల ప్రసాదాలను సిద్ధం చేసి గణనాథునికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు ,మహిళలు గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.

ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం చేయాలి

- **-అక్టోబరు 1 నుంచి కొనుగోలు కేంద్రాల ప్రారంభం**
- **-పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ భవేష్ మిశ్రా**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబరు 1 నుంచి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, గిడ్డంగులు, ఫంక్షన్ హాళ్లను పరిశీలించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు, మిగిలి ఉన్న 1,561 డబుల్ బెడ్రూమ్ ఇళ్లను ఈ నెలాఖరులోగా లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించాలని ఆదేశించారు. మైనారిటీ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణనాథుని పూజలు

అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 23: (డిడి 9 వార్త న్యూస్):

సోనాల మండలంలోని స్థానిక నవయువ మహాజన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం గాజులు వేసుకోవడం గణేష్ మండపంలో గణనాథునికి పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా మహిళలు కాలని నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అధ్యక్షులు గడచ్చంద హరీష్ పసుల ప్రశాంత్ కొండమాడుగు రవితేజ నిర్కుల దశరథ్ నక్క రాజశేఖర్ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేశారు





ఆనందోత్సవాలతో ఘనపయ్య ఊరేగింపు..!

- **నెత్తిన ఎత్తుకొని గణపయ్య పాటలకు భక్తుల స్టెప్పులు..**
- **'మళ్లీ ఎప్పుడు వస్తావయ్యా గణపయ్య' అంటూ ఘన వీడ్కోలు..**


శాయంపేట,సెప్టెంబర్ 23, డి డి 9వార్త

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో గణనాథుడి నిమజ్జన ఊరేగింపు భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణపయ్యను నిమజ్జనానికి తరలించే సమయంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్ఠించి, భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొన్నారు.కొందరు భక్తులు గణపయ్యను నెత్తిన ఎత్తుకొని గణపయ్య పాటలకు ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. యువత,చిన్నారులు,మహిళలు సైతం ఊరేగింపులో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.గణపతి బప్పా మోరియా 'మళ్లీ ఎప్పుడు వస్తావయ్యా గణపయ్య..'అంటూ నినాదాలు చేస్తూ,భక్తులు ఆనందోత్సాహాలతో ఊరేగింపును కొనసాగించారు.డీజే పాటలు,భక్తుల నినాదాలతో కొప్పుల గ్రామ వీధులు మార్మోగాయి. గణపయ్యను నెత్తిన ఎత్తుకొని భక్తులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గణనాథుడి నిమజ్జన ఊరేగింపును చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ఊరేగింపు మరింత సందడిగా మారింది.అనంతరం భక్తిశ్రద్ధలతో గణపయ్యను నిమజ్జనానికి తరలించి,వచ్చే ఏడాది మరింత ఘనంగా స్వాగతం పలకాలని ఆకాంక్షించారు.కొప్పుల గ్రామంలో జరిగిన ఈ గణనాథుడి నిమజ్జన ఊరేగింపు పలువురిని ఆకట్టుకుంది.

శాంతి నిలయంలో దొండపాటి అనీషా జన్మదిన వేడుకలు

బోనకల్,సెప్టెంబర్ 23, (డీడీ9 వార్త):

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ కుమార్తె దొండపాటి సత్యనారాయణ స్వరూపల దంపతుల కుమార్తె అనిషా పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గల శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత కేక్ ను కట్ చేసింది. అనంతరం మానసిక వికలాంగులకు అనిషా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ ను కట్ చేసి మానసిక వికలాంగులకు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అనిషా పెద్దనాన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య బద్రు నాయక్, దొండపాటి సత్యనారాయణ మాట్లాడుతూ మానసిక వికలాంగుల కేంద్రంలో అనిషా పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం అభినందనీయమన్నారు, మానసిక వికలాంగులకు శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె మిత్ర బృందం అందిస్తున్న సేవలకు విలువ కట్టలేమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శాంతి నిలయంలో వదిలేసి వెళ్తుంటే ఆల్ఫీ బృందం వారికి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి సేవా సంస్థలకు ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా మానసిక వికలాంగులకు ఆల్ఫీ బృందం సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో చేయూతనందించాలని కోరారు. అనిషా పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల మధ్య జరుపుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ గోగులోత్ పంతు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మూడావత్ సైదా, బి ఆర్ ఎస్ యువజన నాయకుడు తుడుం మహేష్, తెలంగాణ రైతు సంఘం రావినూతల గ్రామ అధ్యక్ష కార్యదర్శులు షేక్ నన్నే సాహెబ్, ఎర్రగాని నాగరాజు, రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి దామాల వినోద్, సిపిఎం నాయకులు కొంగర గోపి, కొమ్మినేని పిచ్చయ్య, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ మండల అధ్యక్షుడు మరీదు పుల్లయ్య, ఏఎన్ఎం ఎర్రగాని కృష్ణవేణి, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె బృందం తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి భగవద్గీత.. ఆధ్యాత్మిక విలువల వ్యాప్తే లక్ష్యం

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 23 (డిడి 9 వార్త న్యూస్):

బోథ్: భగవద్గీత సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలనే ఉద్దేశంతో జై హింద్ గ్రూప్ ఆధ్వర్యంలో చేపడుతున్న భగవద్గీత వితరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా చెట్లపెల్లి అనిల్‌కు భగవద్గీత గ్రంథాన్ని అందజేశారు.

భగవద్గీతలోని జ్ఞానం, ధర్మం, కర్తవ్యబోధ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు గీతా సందేశాన్ని చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జై హింద్ గ్రూప్ సభ్యులు తెలిపారు.

ఇప్పటివరకు జై హింద్ గ్రూప్ ఆధ్వర్యంలో 1,600 భగవద్గీత గ్రంథాలు, 1,000 హనుమాన్ చాలీసా గ్రంథాలను వితరణ చేసినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా మంచి ఆలోచనలు, నైతిక విలువలు, ధార్మిక చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కోస్మెట్టి శుద్ధోధన్, మునిగెల శ్రీధర్, పడిగేల నాగరాజు పాల్గొన్నారు.





స్థానిక యువతకు ఐటీ ఉద్యోగాలు దక్కాలి

- **-కంపెనీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచన**
- **-ఐటీ టవర్లో సౌకర్యాల పరిశీలన**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :


నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకర్షించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి అక్కడ కొనసాగుతున్న కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా టవర్లో నిర్వహిస్తున్న వివిధ కంపెనీల వివరాలను టీజీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాంగణంలో 13 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని, వాటి ద్వారా సుమారు 380 మంది ఉద్యోగులు సేవలందిస్తున్నారని టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్ కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా వివిధ కంపెనీల నిర్వాహకులు, ఐటీ ఉద్యోగులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆఫీసు ప్రాంగణంలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పర్క్ వాతావరణం, ఇంటర్నెట్ సౌకర్యాలు సరిగ్గా ఉన్నాయా అని ఆరా తీశారు. అధికారుల నిర్వహణపై ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "జిల్లాలోని ప్రతిభావంతులైన యువత ఉద్యోగాల కోసం మెట్రో నగరాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడేలా పెద్ద ఎత్తున కంపెనీలను నెలకొల్పేందుకు కృషి చేయాలి. విస్తృత ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలకు నిజామాబాద్ ఐటీ టవర్ అనుకూలమైన వేదిక. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. టవర్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో నూతన కంపెనీల ఏర్పాటుకు అవసరమైన వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఏఈ శివకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా గణేష్ అన్నప్రసాద వితరణ

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :

నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లోని శ్రీ ఓం గణేష్ మండలి ప్రాంగణంలో బుధవారం ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసాద వితరణను ప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక అర్చనల అనంతరం, సీపీ సాయి చైతన్య మరియు అదనపు కలెక్టర్ స్వయంగా పంక్తిలో నిలబడి భక్తులకు, చిన్నారులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ అన్నదానానికి స్నేహా సొసైటీ, గ్రేసీ ఆర్గనైజేషన్ల విద్యార్థులు, సాధారణ ప్రజలు, పరేడ్ గ్రౌండ్స్ సిబ్బంది విశేష సంఖ్యలో హాజరయ్యారు. అధికారుల చేతుల మీదుగా ప్రసాదం స్వీకరించడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శుభం ప్రకాష్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, అసిస్టెంట్ కలెక్టర్ సురేష్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, డిఎమ్హెచ్ఓ రాజశ్రీ, జిల్లా ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఏసీపీలు ప్రకాష్, కృష్ణ, రాజశేఖర్, మస్తాన్ అలీ, సిఐలు, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతు రిజిస్ట్రీని సద్వినియోగం చేసుకోవాలి: ఎంఏఓ శ్వేత

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :



రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సకాలంలో పొందేందుకు రైతు రిజిస్ట్రీలో తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సాలూర మండల వ్యవసాయ అధికారిణి శ్వేత తెలిపారు. బుధవారం సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రైతు రిజిస్ట్రీపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు రిజిస్ట్రీ ప్రాముఖ్యతను, దానివల్ల కలిగే ప్రయోజనాలను ఎంఏఓ రైతులకు వివరంగా తెలియజేశారు. రైతు వ్యక్తిగత వివరాలతో పాటు భూమి, సాగు భూముల వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందని వివరాలు. భవిష్యత్తులో వ్యవసాయ శాఖ ద్వారా అందే రైతు భరోసా, రైతు బీమా, విత్తనాలు, ఎరువుల రాయితీలు, యంత్ర పరికరాలు, ధాన్యం కొనుగోలు వంటి అన్ని సేవలు పారదర్శకంగా అందుతాయన్నారు. 2026 తర్వాత కొత్తగా పట్టాదారు పాస్బుక్లు పొందిన రైతులకు కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు వెంటనే రైతు వేదికలో ఏఈఓని, మీసేవ కేంద్రాన్ని సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.





పసిపాపల ప్రాణాలకు వెలకట్టలేము

- **ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబలను ఆదుకోవాలి**
- **ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రోజులు కూడా నిండని పసిపిల్లలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు**

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్)

ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో అగ్ని ప్రమాదం జరిగి ఐదుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యలేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లాలో ఇంత హృదయ విదారకమైన సంఘటన జరిగితే వచ్చి చూసే తీరిక లేదా అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాల్లో తిరిగేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది గానీ మైనార్టీ, ఆదివాసీ చిన్నారులు చనిపోతే వచ్చి చూసే తీరిక లేకుండా పోయిందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో అగ్ని ప్రమాదం జరిగిన ఎస్ఎన్ సీయూను బుధవారం కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును హాస్పిటల్ సిబ్బందిని, చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులను అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 50 లక్షల చొప్పున ఫైన్ కట్టాలి అని అన్నారు అదేవిదంగా
ప్రభుత్వ నిర్లక్ష్యంగా కారణంగా చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు రూ. 50 లక్షలు పరిహారం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. నిజానికి ప్రభుత్వం ఇచ్చేది పరిహారం కాదు ఫైన్ అని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకే కాకుండా ప్రమాదం నుంచి బయటపడి చికిత్స పొందుతున్న చిన్నారుల కుటుంబాలకు కూడా అంతే పరిహారం ఇవ్వాలని కోరారు. వారంతా కూడా పేదవాళ్లేనని భవిష్యత్ లో ఆ పిల్లలకు వచ్చే


ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిహారం


ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లాలో పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటుందా
అని ఆవేదన వ్యక్తం చేశారు. 30 నెలలుగా ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి గానీ హెల్త్ మినిస్టర్ గానీ
రాకపోవడం దారుణమని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హాస్పిటల్ సందర్శనకు వచ్చిన హెల్త్ మినిస్టర్ అత్యంత నిర్లక్ష్యంగా
వ్యవహరించారని చెప్పారు. ఏదో ఎక్స్ కర్శన్ కు వచ్చినట్లు వచ్చి కనీసం గంటన్నర కూడా లేరన్నారు. బాధితులకు భరోసా ఇవ్వడం గానీ వారి
బాధను పంచుకోవడం కానీ చేయలేదని మండిపడ్డారు. పేదలైన బాధితులకు పైసా సాయం
చేయకపోవడం అన్యాయమన్నారు. వచ్చారు చూశారు వెళ్లారు.. అన్నట్లుగానే మంత్రి వ్యవహారం ఉందని మండిపడ్డారు. రిమ్స్ లో జరిగిన హృదయవిదారకమైన సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని అన్నారు. సరైన మెయింటెనెన్స్ లేకపోవటం, కావాల్సిననన్నీ నిధులు కేటాయించకపోవటంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్ లో ఇదే మొదటి సంఘటన కాదని గత ఏడాదిలో ఈ హాస్పిటల్ లో 15 వందల మంది చేరితే 204 మంది చిన్నారులు చనిపోయారని చెప్పారు. అంతకుముందు ఏడాదిలో 13 వందల మంది చిన్నారులు చేరితే 174 మంది చిన్నారులు మృతి చెందారని.. అయినప్పటికీ ఈ పరిస్థితిపై ప్రభుత్వం సమీక్ష నిర్వహలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి హాస్పిటల్ కు వచ్చే రోడ్లు అధ్వానంగా ఉండటంతో హాస్పిటల్ కు చేరే వరకే గర్భిణులుచనిపోతున్నారని అన్నారు. హాస్పిటల్ లో సరైన వసతులు లేక చిన్నారులు చనిపోతున్నారని చెప్పారు. 350 మంది డాక్టర్లు ఉండాల్సిన 150 మందే డాక్టర్లు ఉన్నారని 20 శాతం శానిటేషన్ సిబ్బందితోనే పనిచేయిస్తున్నారన్నారు. 150
సిబ్బందితోనే పనిచేయిస్తున్నారన్నారు. 150 ఏసీలు ఉన్న చోట ఒక్క ఏసీ మెకానిక్ లేకపోవటం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా 500 కోట్ల బకాయిలు పెండింగ్ లో
ఉన్నాయని చెప్పారు. ఒక్క రిమ్స్ లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఇవేపరిస్థితులు ఉన్నాయన్నారు. వరంగల్ ఎంజీఎం లో
పై కప్పు కూలిపోయిన సంఘటన, నాగర్ కర్నూల్
లో ఈసీజీ మెషీన్ ను ఎలుకలు కొరికి
సంఘటనలు ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో
10 శాతం హెల్త్ కు కేటాయిస్తామన్న ముఖ్య మంత్రి
5 శాతం కూడా నిధులు కేటాయించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిల్లో కూడా సగం జీతాలకే పోతుందని ఇక ప్రజలకు మెరుగైన వైద్యం
ఎలా అందుతుందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో పరిస్థితులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించాలని
డిమాండ్ చేశారు. అదేవిదంగా హాస్పిటల్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలి రిమ్స్ అగ్నిప్రమాదానికి



ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు
హాస్పిటల్ డైరెక్టర్ నిర్లక్ష్యం కూడా కారణమని అన్నారు. హాస్పిటల్ లో పరిస్థితిని ప్రభుత్వానికి వివరించడంలో ఆయన విఫలమయ్యారని

హాస్పిటల్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలి
అన్నారు. జిల్లా కలెక్టర్ కూడా హాస్పిటల్ పరిస్థితిపై రివ్యూ నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రమాదం నుంచి బయటపడి ప్రైవేట్ హాస్పిటల్ లో చేరిన పిల్లలకు సంబంధించిన బిల్లును ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.
ముఖ్యమంత్రికి నెల రోజులు సమయం ఇస్తున్నా ఆదిలాబాద్ జిల్లాలో నెల రోజుల్లో ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు హాస్పిటల్స్ లో సిబ్బందిని పెంచాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన రోడ్లు వేయాలన్నారు. కేంద్రం నుంచి ఎస్టీల కోసం వచ్చిన ఫండ్స్ లెక్క చెప్పాలని కోరారు. నెల రోజుల్లో ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వచ్చి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. లేదంటే ఆదివాసీలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాను ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఏదో అషామాషీగా వచ్చి చూసి పోయే పార్టీ తమది కాదని సమస్య పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టబోమని అల్టిమేటం ఇచ్చారు. ప్రశ్నిస్తాం. పోరాడుతాం.. పరిష్కరిస్తాం.. అనేది తమ విధానమన్నారు. ఇతర పార్టీల నాయకులు వస్తారు చూస్తారు వెళ్తారు.. అన్నట్లుగా వ్యవహరిస్తారని విమర్శించారు.టీఆర్ఎస్ తరపున కమిటీ నిర్వహిస్తామని అన్నారు
ఆదిలాబాద్ జిల్లాలో చిన్నారులు, గర్భిణుల మరణాలు, ప్రజల హెల్త్ ప్రొఫైల్ కు సంబంధించి అధ్యయనానికి టీఆర్ఎస్ తరపున కమిటీ వేస్తామని ప్రకటించారు. తమ ఏర్పాటు చేసే కమిటీ ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై స్టడీ చేస్తుందన్నారు. జనం బాటలో భాగంగా ఆరు నెలల క్రితం వచ్చినప్పుడే ఇక్కడి సమస్యలను తాను ప్రస్తావించానని గుర్తు చేశారు. పచ్చని అడవులతో నిండి ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరముందన్నారు.రిమ్స్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం రిమ్స్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు బాధల్లో ఉంటే వారి బాధల్లో భాగస్వాములు కావాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై పోరాటం చేసి ఉంటే రిమ్స్ లో ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. రిమ్స్ బాధితులకు పరామర్శ
రిమ్స్ ఎస్ఎన్ సీయూ అగ్ని ప్రమాదం ఘటన నుంచి బయట పడి ఆదిలాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులకు అందుతున్న వైద్యం గురించి కవిత డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శిశువుల తల్లి దండ్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున సాయం అందేలా న్యాయం జరిగేలా చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పిల్లలను కాపాడిన వాళ్లను అభినందించారు. మృతుల కుటుంబాలకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. వారితో పాటు రక్షణ సేన మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ, మాజీ మంత్రి వర్యులు బోడ జనార్దన్,ఆసిఫాబాద్ ఇంచార్జి కావేటి సహిత మనోహర్,మాజీ ఎమ్మెల్యే ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపూరావు,ఇంచార్జ్ వేణు యాదవ్ , జిల్లా యువజన నాయకులు ప్రమోద్, మాజీ జిల్లా అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, రాథోడ్ మౌనిక,తదితరులు నాయకులు మండలల కన్వీనర్లు అధ్యక్షులు పాల్గొన్నారు.





బోధన్ పసుపు వాగు తీరాన ప్రశాంతంగా నిమజ్జనం

- **పోలీస్ బందోబస్తును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సీపీ పి.సాయి చైతన్య**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :

బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుపు వాగు ప్రాంగణంలో శోభాయాత్రగా తరలివచ్చిన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పోలీస్ శాఖ పకడ్బందీగా చేపట్టిన ముందస్తు ఏర్పాట్ల వల్ల భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా నిమజ్జన క్రతువును పూర్తి చేసుకున్నారు. బందోబస్తు నిర్వహణను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ స్వయంగా పర్యవేక్షించారు. పసుపు వాగు నిమజ్జన స్థలికి చేరుకున్న ఆయన, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ఎలాంటి చిన్నపాటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, జనసందోహం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా చూడాలన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పండుగ వాతావరణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా పోలీస్ యంత్రాంగానికి అందించిన సహకారాన్ని సీపీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, డీఈఈ యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్ లో నిమజ్జన రూట్ మ్యాప్ను పరిశీలించిన ఆర్డీఓ, ఏసీపీ

- **శోభాయాత్ర మార్గంలో మౌలిక వసతులపై క్షేత్రస్థాయి తనిఖీ**
- **ఈ నెల 25న నిమజ్జనం.. ముందస్తు చర్యలు వేగవంతం**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డీడీ9 వార్త) :

బోధన్ పట్టణంలో ఈ నెల 25న జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని ఆర్డీఓ విజయ కుమారి, ఏసీపీ శ్రీనివాస్లు అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో రూట్ మ్యాప్ను పరిశీలించారు. విగ్రహాల ఊరేగింపు సాగే ప్రధాన మార్గాలు, జంక్షన్ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులకు, ఉత్సవ సమితి సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శోభాయాత్ర మార్గంలో ఆటంకంగా ఉన్న విద్యుత్ వైర్లు, రహదారి గుంతలు, ట్రాఫిక్ మళ్లింపు పాయింట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సీసీ కెమెరాల నిఘా, పకడ్బందీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆడపిల్ల పుట్టిందని సంబరం.. ‘తాతయ్య కానుక’గా రూ.5 వేల సాయం

- **తల్లి–బిడ్డలకు బట్టల పంపిణీ.. ఒకే రోజు ముగ్గురు పేద కుటుంబాలకు డాక్టర్ ఎం.ఏ. అకీమ్ చేయూత**

పోతంగల్, సెప్టెంబర్ 23 (డిడి9 వార్త):



నిజామాబాద్ జిల్లా హంగర్గ ఫారం గ్రామానికి చెందిన రూబీనా బేగం-షేక్ గౌస్ దంపతులకు ఆడపిల్ల జన్మించడంతో బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. అకీమ్ తన వాగ్దానం మేరకు ‘తాతయ్య కానుక’గా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. తల్లి, చిన్నారికి బట్టలు కూడా పంపిణీ చేశారు.

ఆడపిల్ల ఇంటికి లక్ష్మిగా వస్తుందని, ఆ కుటుంబానికి శుభం కలగాలని ఆకాంక్షించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్ల పుట్టినప్పుడు తనవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

అదేవిధంగా పాము కాటుకు గురైన ఓ మహిళకు, అలాగే కంటి చూపు సమస్యతో బాధపడుతున్న మరో మహిళకు కూడా డాక్టర్ ఎం.ఏ. అకీమ్ తనవంతు ఆర్థిక సహాయం అందించారు. కంటి సమస్యతో బాధపడుతున్న మహిళకు అవసరమైతే ఆపరేషన్‌కు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. “ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సేవా కార్యక్రమాల్లో మరికొందరు ముందుకు రావాలి” అని డాక్టర్ ఎం.ఏ. అకీమ్ కోరారు. ఆయన సేవలను పలువురు అభినందించారు.

కుస్తీ పోటీల్లో అమ్డాపూర్ విద్యార్థుల సత్తా

- **జిల్లాస్థాయిలో ఘన విజయం.. ముగ్గురికి పసిడి పతకాలు**
- **రాష్ట్రస్థాయి పోటీలకు గంగోత్రి, రిజ్వాన్, సింధుబాయి ఎంపిక**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డిడి9 వార్త) :

కుస్తీ పోటీల్లో బోధన్ మండలం అమ్డాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇటీవల నిజామాబాద్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్14, అండర్17 కుస్తీ పోటీల్లో పాఠశాలకు చెందిన గంగోత్రి, రిజ్వాన్, సింధుబాయి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో వీరు ముగ్గురు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్, పీఈటీ సునీత మరియు ఉపాధ్యాయ బృందం విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. క్రీడల్లో విద్యార్థులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలోనూ రాణించి పాఠశాలకు, అమ్డాపూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో గ్రామంలో క్రీడల పట్ల పట్టుదల పెరుగుతుందని గ్రామస్థులు కొనియాడారు.





మృతుని కుటుంబానికి రూ.15 లక్షల ఆర్థిక భరోసా

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డిడి9 వార్త) :

ఆపద సమయంలో ముందస్తుగా చేసుకున్న బీమా రక్షణే బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుందని నిజామాబాద్ పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని బోధన్ ఎస్ఓ కిందగల ఖాజాపూర్ శాఖా పోస్టాఫీస్ వద్ద బుధవారం నివా బుపా మరణ క్లెయిమ్ సెటిల్మెంట్ కార్యక్రమాన్ని జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. గత సంవత్సరం ప్రమాదవశాత్తు మృతి చెందిన గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ శేరే నాగనాథ్ నామినీ, క్లెయిమ్దారుడు షేరే పీరాజీకి రూ. 15,లక్షల విలువైన చెక్కును పోస్ట్ సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పోస్ట్ సూపరింటెండెంట్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అనుకోకుండా జరిగే ప్రమాదాలు లేదా అసంభవిత సంఘటనలు జరిగినప్పుడు బీమా రక్షణ కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని ఇస్తుందన్నారు. గ్రామపంచాయతీ చొరవతో ఎంపీడబ్ల్యూ వర్కర్లకు పోస్టల్ ఇన్సూరెన్స్తో పాటు బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ. 2 లక్షలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ. 2 లక్షల కవరేజ్ కల్పించడం అభినందనీయమన్నారు. మొత్తంగా రూ. 19 లక్షల పరిహారం మంజూరు కాగా, అందులో భాగంగా నివా బుపా ద్వారా వచ్చిన రూ. 15 లక్షల క్లెయిమ్ను సకాలంలో క్లియర్ చేసి బాధిత కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింతం నాగయ్య, పోస్టల్ బోధన్ ఇన్స్పెక్టర్ జాదవ్ ప్రకాష్ , ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్లు, మార్కెటింగ్ ఆఫీసర్లు, డిఓపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హున్సా సహకార సంఘం అభివృద్ధికి ఏకగ్రీవ తీర్మానాలు

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డిడి9 వార్త) :

హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వార్షిక మహాజన సభ పిఐసి అధ్యక్షులు బుచ్చల్వార్ రవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సంఘం పరిధిలోని రైతాంగానికి సేవలందించడంలో ముందుంటామని ఈ సందర్భంగా రవి తెలిపారు. మహాజన సభ ప్రాంగణంలో రైతుల సమక్షంలో ఐదు ప్రధాన తీర్మానాలను ఆమోదించినట్లు వెల్లడించారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు వరి ధాన్యం, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను సొసైటీ ఆధ్వర్యంలోనే నడపాలని తీర్మానించారు. కూరగాయల సాగుదారుల సౌకర్యార్థం యూరియా పంపిణీలో సాంకేతిక ఇబ్బందులు లేకుండా పాత విధానాన్నే అమలు చేయాలన్నారు. యూరియా రవాణా చార్జీల నిలిపివేత వల్ల సొసైటీ పొందుతున్న నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వమే రవాణా చార్జీలు భరించాలని కోరారు. హున్సాను దత్తత తీసుకున్న కోరమండల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గోదాము ఆధునీకరణలో భాగంగా 250 మెట్రిక్ టన్నుల గోదాము ఫ్లోరింగ్, కార్యాలయ గది నిర్మాణానికి సభ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పిఐసి సభ్యులు కులకర్ణి వినోద్ రావు, మురుగే మాధవరావు, గుమ్మడి భూమన్న, దేశ్ పేట్ రాములు, ముద్దసంగా రాం, జక్కా నాగరాజు, ఏఈఓ మోజామిల్, సంఘ కార్యదర్శి హనుమంతరావు, రైతులు పాల్గొన్నారు.



బోలేనాథ్ గణపతి సన్నిధిలో వైభవంగా అన్నప్రసాద వితరణ

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డిడి9 వార్త) :

బోధన్ పట్టణంలోని ఎల్బీఎస్ నగర్లో ఏర్పాటు చేసిన 'బోలేనాథ్ గణేష్ మండలి' ప్రాంగణంలో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశేష పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన వితరణ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, విశేష అర్చనలు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. స్వామివారి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో గణేష్ కమిటీ ప్రతినిధులు కార్తీక్ సింగ్, ఫణికుమార్, అక్షయ్, అభిషేక్, దిలీప్, ఉపేందర్, సుచిత్, సోమేశ్ కుమార్, సచిన్, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



పోతంగల్ మండల్ ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు

- **విలేకరులే ప్రజలకు సమాచార వారధి.. డాక్టర్ ఎం.ఏ. అకీమ్ | శాలువాతో ఘన సన్మానం**

పోతంగల్, సెప్టెంబర్ 23 (డిడి9 వార్త):

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. అకీమ్ పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. అకీమ్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచారం చేరవేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలు వేగంగా ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ప్రజలకు, పాలనకు మధ్య మీడియా ఒక సమాచార వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

“విలేకరి అనే పదం ఎంతో బాధ్యతతో కూడుకున్నది. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం వారి బాధ్యత. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ప్రత్యేకమైనది” అని అకీమ్ అన్నారు.

పోతంగల్ మండలంలో ఉమ్మడి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, తనకు పరిచయమైన మిత్రుడు గంధపు దత్తు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని తెలిపారు. గతంలో ఉపాధ్యక్షుడిగా కొనసాగిన దత్తు ప్రస్తుతం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

‘దత్తుతో పరిచయం నా గుర్తింపుకు కారణం’

సామాజిక సేవకుడు అఖిము, మాట్లాడుతూ.. గంధపు దత్తుతో ఏర్పడిన పరిచయం తన జీవితంలో ఎంతో విలువైనదని అన్నారు. తొలుత ఇద్దరూ ఒకరికొకరు పరిచయం లేని వారైనా, ఆ పరిచయం క్రమంగా స్నేహంగా మారిందని తెలిపారు.

“ఈరోజు ప్రజల్లో నాకు కొంత గుర్తింపు ఉందంటే అందుకు దత్తు చేసిన సహకారం కూడా ఒక ముఖ్య కారణం. నా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన అందించిన సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోలేను” అని అఖిల్ సభాముఖంగా తెలిపారు.

ప్రజా సమస్యలే ప్రెస్‌క్లబ్ ప్రధాన లక్ష్యం

నూతన అధ్యక్షుడు గంధపు దత్తు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రెస్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజహితానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

“వార్త రాయడం మాత్రమే కాకుండా.. ప్రజల సమస్యలకు గొంతుకగా నిలవడం జర్నలిస్టుల బాధ్యత. ప్రెస్‌క్లబ్ వేదికగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తాం” అని దత్తు తెలిపారు.

జర్నలిస్టుల ఐక్యత, పరస్పర సహకారంతో ప్రెస్‌క్లబ్‌ను మరింత బలోపేతం చేయాలని పలువురు ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, సామాజిక సేవకులు, బీఆర్ఎస్ అభిమానులు, స్థానికులు పాల్గొని గంధపు దత్తుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు ప్రజాసేవకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.



అమ్డాపూర్ పీ.ఎ.సీ.ఎస్ ఆధ్వర్యంలో డిజిటల్' వైద్యం

- **రూ. 1,200 లకే ఇంటిల్లిపాదికి నిపుణుల వైద్య సేవలు**
- **స్మార్ట్ క్లినిక్, మందుల సదుపాయంతో పాటు రూ. 1 లక్ష వరకు భీమా ధీమా**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 23(డిడి9 వార్త) :

గ్రామీణ వాసులకు మెరుగైన వైద్య సేవలను చెంతకే చేర్చేందుకు అమ్డాపూర్ పీ.ఎ.సీ.ఎస్ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసింది. 'భారత్స్వాస్థ్య' సంస్థ భాగస్వామ్యంతో పీ.ఎ.సీ.ఎస్ ప్రాంగణంలో స్మార్ట్ క్లినిక్ ఏర్పాటుతో పాటు ప్రాథమిక డిజిటల్ ఆరోగ్య సేవలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఏడాదికి రూ. 1,200 నామమాత్రపు రుసుముతో కుటుంబంలోని ఆరుగురు సభ్యులకు 365 రోజులు 24 గంటల పాటు నిపుణులైన వైద్యులతో మాట్లాడేందుకు ఆడియో, వీడియో కాల్ సదుపాయం కల్పిస్తున్నారు. ఈ పథకంలో చేరిన కుటుంబ ముఖ్య యజమానికి ప్రమాద భీమా రక్షణను కల్పిస్తున్నారు. ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత వైకల్యం కలిగినా రూ. 1 లక్ష, పాక్షిక వైకల్యానికి రూ. 50 వేలు భీమా పరిహారం అందుతుంది. అంతేకాకుండా ప్రమాదంలో మరణిస్తే పిల్లల చదువు నిమిత్తం రూ. 50 వేలు, అంత్యక్రియల ఖర్చులకు రూ. 5 వేలు అందిస్తారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే సాధారణ వార్డుకు రోజుకు వెయ్యి ఐసీయూకి రెండు వేల చొప్పున ఏడాదికి 30 రోజుల వరకు క్లెయిమ్ చేసుకోవచ్చు. అమ్డాపూర్ పరిధిలోని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.



మాచవరంలో భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు

మెదక్, సెప్టెంబర్ 23 (ప్రజా స్వరం).

మెదక్ మండల పరిధిలోని మాచావరం గ్రామంలో గణపతి పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు హోమం నిర్వ హించారు. భక్తులు నక్షత్ర హారతి దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకున్నారు. అనంతరం భక్తుల కోసం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గణపతి కమిటీ సభ్యులు. సర్పంచ్ సాంబశివరావు , బెల్లం శ్రీని వాస్ గ్రామ పెద్దలు తదితరులున్నారు





ప్రిన్సిపాల్ వర్సెస్ అసోసియేషన్ అధ్యక్షుడు....

- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివాదం..**
- **చర్చనీయాంశంగా మారిన పరిణామాలు.....**

మెదక్ సెప్టెంబర్ 23 (ప్రజా స్వరం)



మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణా మాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కళాశాల ప్రిన్సిపాల్, అసోసియేషన్ అధ్యక్షుడి మధ్య నెలకొన్న విభేదాలే తాజా పరిణామాలకు కారణమని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. వీరి మధ్య కొనసాగుతున్న వివాదం క్రమంగా కళాశాల పరిపాలనా వ్యవహారాలపై ప్రభావం చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఇటీవల కళాశాల పరిధిలో దాడులు, కేసులు, విచారణలకు దారి తీసిన ఘటనలు చోటుచేసుకోవడంతో ఈ వ్యవహారం మరింత చర్చకు దారి తీసింది. గత 12 సంవత్సరాలుగా అక్కడే పని చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు పై ఎంతో మంది ప్రిన్సిపాల్ లతో ఇక్కడే చేసిన ఎప్పుడు లేని ఆరోపణలు ఇపుడే ఎందుకు వస్తున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. కళాశాల లో వేరే ఏ సంఘటనలు జరుగుతున్న వారి విషయాల్లో చూసి చూడన ట్లు వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ అతని పై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాడని అసోసియేషన్ అధ్యక్షుడు మనోవేదన కు గురిచేస్తుంది. వ్యక్తి గత విభేదాలు విద్యా సంస్థ వాతావరణాన్ని ప్ర భావితం చేయకుండా సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు. విద్యార్థుల చదువులు, భవిష్యత్తుపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా కళాశాలలో ప్రశాంత వా తావరణాన్ని నెలకొల్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత సమస్యలను పక్కన పెట్టి కళాశాల అభి వృద్ధి, విద్యార్థుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. ఈ వ్యవహారం పై అధికారులు స్పష్టతనిచ్చి, సంఘటనల పై నిజ నిర్ధన కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

సంజూ శాంసన్ విషయంలో ఆ రాత్రి నిద్రపోలేదు

- **సంజూను తప్పించడంపై మనసు విప్పిన హెడ్ కోచ్ గంభీర్**
- **ఆ నిర్ణయం తీసుకున్న రాత్రి నిద్రపట్టలేదని వెల్లడి**
- **సోషల్ మీడియా చూసి తుది జట్టును నిర్ణయించబోమని వ్యాఖ్య**
- **కొన్ని ఓటములకే అనుభవజ్ఞులను పక్కనపెట్టలేమని స్పష్టీకరణ**
- **కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నిస్వార్థం గొప్ప లక్షణమంటూ ప్రశంస**

డీడీ9 వార్త :



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆస క్తికర విషయాలను వెల్లడించాడు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించడం తన రెండేళ్ల కోచింగ్ కెరీ ర్‌లోనే అత్యంత కఠినమైన నిర్ణయమని, ఆ రాత్రి తాను నిద్ర కూడా పోలేకపోయానని తెలిపాడు. వెస్టిండీస్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు జి యోస్టార్‌తో మాట్లాడుతూ గౌతీ ఈ వ్యాఖ్యలు చేశాడు.

ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌ను, ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ అనంతరం జట్టు నుంచి తప్పించిన సంగతి తెలిసిందే. అతని స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇచ్చారు. అయితే, ఆ తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో తిరిగి జట్టులోకి వచ్చిన సంజూ, వరుసగా అర్ధ శతకాలతో సత్తా చాటాడు.

ఈ నిర్ణయంపై గంభీర్ మాట్లాడుతూ.. "నా రెండేళ్ల కోచింగ్ ప్రయాణంలో ఆ ఒక్క రాత్రే నేను నిద్రపోలేకపోయాను. ఈ విషయాన్ని నేను సంజూతోనే చెప్పాను. ఎందుకంటే టీ20 ఫార్మాట్‌లో నా కోచింగ్ కెరీర్‌లో అది అత్యంత కఠినమైన నిర్ణయం. ప్రపంచకప్ హీరో అయిన ఆటగాడిని కేవలం మూడు, నాలుగు మ్యాచ్‌ల తర్వాత పక్కనపెట్టాల్సి వచ్చింది. ఆ సమయంలో వైభవ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సిరీస్ గెలవాలంటే మాకు టాపార్డ ర్‌లో పరుగులు అవసరమయ్యాయి. సంజూతో నేను చాలా నిజాయతీగా మాట్లాడాను. అతను కూడా దాన్ని సానుకూలంగా స్వీకరించాడు" అని వివరించాడు.

అదే సమయంలో వైభవ్ వంటి యువ ఆటగాళ్లు తమ అవకాశం కోసం వేచి ఉండాలని గంభీర్ స్పష్టం చేశాడు. "సోషల్ మీడియా లేదా బయటి గోల తుది జట్టును నిర్ణయించదు. డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్, కోచ్ కలిసి.. ఎవరైతే మ్యాచ్ గెలిపిస్తారని భావిస్తామో వారికే అవకాశం ఇస్తాం. రెండు సంవత్సరాలుగా నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లను కొన్ని వైఫల్యాలకే పక్కనపెట్టి, డ్రెస్సింగ్ రూమ్‌లో అభద్రతాభావాన్ని సృష్టించలేం. ప్రజాదరణపొందే నిర్ణయాలు తీసుకోవడం సులభం, కానీ సరైన నిర్ణయాలు తీసుకోవడమే కష్టం. మేము సరైన ని ర్ణయమే తీసుకున్నాం" అని గంభీర్ పేర్కొన్నాడు.

ఈ సందర్భంగా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై గంభీర్ ప్రశంసలు కురిపించాడు. "కేకేఆర్ కెప్టెన్‌గా శ్రేయస్‌లో నాకు నచ్చిన ప్రధాన లక్షణం అతని ని స్వార్థం. జట్టు ప్రయోజనాల కోసం తన నాలుగో బ్యాటింగ్ స్థానాన్ని కూడా వదులుకోవడానికి సిద్ధ పడేవాడు. ఒక కెప్టెన్ ఇలా చేయడం చాలా అరుదు. ఒక మంచి నాయకుడికి ఉండాల్సిన మొట్టమొద టి లక్షణం నిస్వార్థం. అది శ్రేయస్‌లో పుష్కలంగా ఉంది" అని కొనియాడాడు. ఒకటి రెండు ఓటము లతో జట్టును అంచనా వేయలేమని, జట్టులో కొన సాగింపు చాలా ముఖ్యమని గంభీర్ స్పష్టం చేశాడు.

వైభవ్‌కు అసలు పరీక్ష అక్కడే..
న్యూజిలాండ్ కోచ్ వాల్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- **బౌన్సీ పిచ్‌లపై అతడి ఆటను చూడాలనుందన్న వాల్టర్**
- **ఒత్తిడిలో వైభవ్ ఎలా స్పందిస్తాడో తెలుసుకోవాలనుకుంటున్నట్లు వెల్లడి**
- **న్యూజిలాండ్ పరిస్థితుల్లో వైభవ్‌కు ఎలా బౌలింగ్ వేయాలా అని ఆలోచిస్తున్నట్లు వ్యాఖ్య**
- **అక్టోబర్ 22 నుంచి భారత్-న్యూజిలాండ్ టీ20 సిరీస్**
- **2027 ప్రపంచకప్‌కు స్పష్టమైన ప్రణాళిక ఉందన్న కోచ్**

డీడీ9 వార్త :

న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అసలు పరీక్ష ఎదురుకానుందా? బౌన్సీ పిచ్‌లపై అతడి బ్యా టింగ్‌ను చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తు న్నట్లు న్యూజిలాండ్ ప్రధాన కోచ్ రాబ్ వాల్టర్ తెలిపాడు. అంతేకాదు.. ఓ కోచ్‌గా వైభవ్‌ను కాస్త ఒత్తిడిలో చూసి, అలాంటి పరిస్థితులను అతడు ఎలా ఎదుర్కొంటాడో తెలుసుకోవాలని రహస్యంగా కోరుకుంటున్నానని ఆసక్తికర వ్యా ఖ్యలు చేశాడు.

ఐపీఎల్ 2025, 2026 సీజన్లలో విధ్వంసక బ్యాటింగ్‌తో వైభవ్ ఆకట్టుకున్నాడు. ఈ ఏడాది అండర్ 19 ప్రపంచకప్‌లోనూ సత్తా చాటాడు. దాంతో జులైలో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అయితే ఆఫ్ఘని స్థాన్‌తో మూడు టీ20లు, జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడికి చోటు దక్కలేదు. అక్టోబర్ 22 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో వైభవ్‌కు అవకాశం వస్తే.. న్యూజిలాండ్ సీమ్ అనుకూల పరిస్థితుల్లో అతడి ఆటకు గట్టి పరీక్ష ఎదురయ్యే అవకాశం ఉంది.

"బౌన్సీ వికెట్లపై వేగంగా వచ్చే బంతులను వైభవ్ ఎలా ఎదుర్కొంటాడో చూడాలని ఉంది. ఐపీఎల్‌లో ప్రపంచ స్థాయి బౌలర్లపై అతడు ఆధిపత్యం చెలాయించడం చూశాం. ఇప్పుడు భిన్నమైన పరిస్థితుల్లో అది ఎలా మారుతుందో చూడాలి. మా పరిస్థితుల్లో అతడికి ఎలా బౌలింగ్ చేయాలో కూడా ఆలోచించాలి. ఓ కోచ్‌గా రహస్యంగా ఆటగాళ్లను కాస్త ఒత్తిడిలో చూడాలని అనుకుంటాం. అలాంటి పరిస్థితు ల్లో వారు ఎలా స్పందిస్తారో తెలుసుకోవాలని ఉంటుంది" అని వాల్టర్ చెప్పారు.

భారత్‌తో ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమేనని వాల్టర్ అన్నారు. స్వదేశంలో ప్రపంచకప్ విజేత భారత్‌తో ఐదు టీ20లు ఆడటం తమ ఆటగాళ్లకు మంచి అవకాశమని పేర్కొన్నారు. ఇక ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ చేతిలో ఎదురైన ఓటమి గురించి స్పందిస్తూ.. అది ఉన్నప్పటికీ ప్రతీకారం తీర్చుకోవాలనే ఆలోచన లేదన్నారు. న్యూజిలాండ్ తరఫున గర్వంగా ఆడటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు ప్రణాళిక ఇప్పటికే స్పష్టంగా ఉందని వాల్టర్ తెలిపారు. రాబోయే ఏడాదిన్నరలో అవ సరమైన చిన్న మార్పులు మాత్రమే చేస్తామని చెప్పారు.



వాళ్లిద్దరూ ప్రపంచ కప్ గెలవాలని దేశం మొత్తం కోరుకుంటోంది

- **2027 ప్రపంచకప్‌లో కోహ్లీ, రోహిత్ ఆడాలని రింకూ ఆకాంక్ష**
- **ఇద్దరూ భారత్‌ను ప్రపంచకప్ గెలిపించాలని కోరుకున్న బ్యాటర్**
- **తనను ఐదు సిక్సర్లతో గుర్తించొద్దన్న రింకూ**
- **ప్రపంచకప్ విజయాల్లో భాగం కావడమే తన లక్ష్యమని స్పష్టీకరణ**
- **టెస్టుల్లోనూ భారత్‌కు ఆడాలన్నది తన కల అని వెల్లడి**

డీడీ9 వార్త :




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ తరఫున ఆడాలని దేశం మొత్తం కోరుకుంటోందని టీమిండియా బ్యాటర్ రింకూ సింగ్ అన్నాడు. ఇద్దరూ దిగ్గజ ఆటగాళ్లని పే ర్కొన్న అతడు.. 2027 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిస్తే అది దేశానికే కాకుండా కోహ్లీ, రోహిత్‌కు కూడా ఎంతో ప్రత్యేకమైన సందర్భమ వుతుందని చెప్పాడు.

"విరాట్ భయ్యా, రోహిత్ భయ్యా ఇద్దరూ లెజెండ్స్. వాళ్లు ప్రపంచకప్‌లో ఆడాలని నా ఒక్కడి కోరిక కాదు.. దేశం మొత్తం కోరు కుంటోంది. వాళ్లు జట్టులో ఉండి భారత్‌ను ప్రపంచకప్ విజేతగా నిలిపితే ఎంతో గొప్పగా ఉంటుంది. అది వాళ్లకు చివరి ప్రపంచకప్ కావ చ్చేమో. 2011 తర్వాత భారత్ వన్డే ప్రపంచకప్ గెలవలేదు. అందుకే వాళ్లిద్దరూ జట్టుతో ఉండి ట్రోఫీ గెలిస్తే ఎంతో ప్రత్యేకం" అని జియోస్టా ర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రింకూ చెప్పాడు.

ఐపీఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్‌పై వరుసగా ఐదు సిక్సర్లు బాదడంతో రింకూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే తనను కేవలం ఆ ఐదు సిక్సర్లతోనే గుర్తించకూడదని అతడు అంటు న్నాడు. భారత్ తరఫున ప్రపంచకప్ గెలవడంలో భా గస్వామి కావడమే ప్రస్తుతం తన ప్రధాన లక్ష్యమని చెప్పాడు. బ్యాటింగ్‌తో జట్టుకు ఉపయోగపడుతూ మరిన్ని ప్రపంచకప్ విజయాల్లో భాగం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఇక తాను కేవలం టీ20 ఆటగాడిననే అభిప్రాయాన్ని కూడా రింకూ ఖండించాడు. దేశవాళీ క్రికెట్‌లో వన్డేలు, నాలుగు రోజుల మ్యాచుల్లోనూ ఆడుతున్నానని చెప్పాడు. భారత్ తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేయాలన్న ది తన కల అని వెల్లడించాడు. ప్రస్తుతం భారత్ తరఫున ఒక్క ఫార్మాట్‌లోనే ఆడుతున్నా.. మూడు ఫార్మాట్లలోనూ రాణించగలనని విశ్వాసం వ్యక్తం చేశాడు. ఠకెప్టెన్సీపై కూడా రింకూ స్పందిం చాడు. యూపీ లీగ్‌లో తన జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి టైటిల్ గెలిచానని గుర్తుచేశాడు. గత సీజన్‌లో ఐపీఎల్‌లో వైస్ కెప్టెన్‌గా ఉన్నా నని చెప్పాడు. అజింక్య రహానె, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్ల నుంచి నాయకత్వ లక్ష ణాలు నేర్చుకుంటున్నానని తెలిపాడు. కెప్టెన్సీలో ఇంకా ఎదగాల్సి ఉందని పేర్కొన్నాడు.


భయంతో మంచి ప్రాజెక్ట్ వదులుకోవడం
సిగ్గుగా అనిపించింది.




సినిమాల్లో బోల్డ్ సీన్లు చేయడం, ఆన్-స్క్రీన్ రొమాన్స్ గురించి మాట్లాడటం బయటకు చాలా సాధారణంగా కనిపించినా, దానివల్ల నటీమణులు ఎదుర్కొనే మానసిక క్షోభ చాలా తీవ్రంగా ఉంటుందని నటి రాధికా ఆప్టే తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్‌లో ఎదురైన భయానక అనుభవాలను పంచుకున్నారు. గతంలో తాను నటించిన ఓ సినిమాకు సంబంధించిన ఇంటిమేట్ సీన్ లీక్ కావడంతో.. నాలుగు రోజుల పాటు ఇంటి నుంచి కాలు బయటపెట్టలేకపోయానని ఎమోషనల్ అయ్యారు. ఆ లీక్ కారణంగా తన వ్యక్తిగత జీవితం ఎంతగా ప్రభావితమైందో చెబుతూ.. తన స్టైలిస్ట్ డ్రైవర్ ఆ వీడియోను చూసి తనను విచిత్రంగా చూడటం, అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యాన్ కూడా దాని గురించి మాట్లాడటం తనను తీవ్రంగా భయపెట్టాయని చెప్పారు. ఒంటరిగా అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఆ సమయంలో డోర్‌బెల్ మోగితే ఎవరో విమర్శించడానికి వస్తున్నారేమోనన్న టెన్షన్‌తో గడిపినట్లు తెలిపారు. ఆ క్లిష్ట సమయంలో తన డ్రైవర్, స్పాట్ బాయ్‌ను పిలిచి పరిస్థితిని వివరించి, మీకు అభ్యంతరం లేకపోతేనే నన్ను రక్షించండి అంటూ ధైర్యంగా మాట్లాడానని, వాళ్ళు తోడుగా నిలవడంతోనే తనకు భద్రతా భావం కలిగిందని రాధిక గుర్తు చేసుకున్నారు. అలాగే, కేవలం వ్యక్తిగత విషయాలే కాకుండా.. ఒకసారి తన కుటుంబానికి ప్రమాదం జరుగుతుందనే భయంతో తాను నిజంగా చేయాలనుకున్న ఓ మంచి ప్రాజెక్ట్‌ను కూడా వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జీవితంలో ఎప్పుడూ భయంతో నిర్ణయాలు తీసుకోని తాను, ఆనాడు అలా చేయడం చాలా సిగ్గుగా అనిపించిందని తెలిపారు.

కోలీవుడ్‌లో తిరుగులేని ముద్ర వేసుకున్న కీర్తి సురేష్ మరో సంచలన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న మూవీ 'డోరతి' . ఇది. ఆయన కెరీర్‌లోనే పదవ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ డ్రామాలో కీర్తి సురేష్ ఇప్పటివరకు ఎప్పుడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతారంలో కనిపించబోతోంది. శిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్, జియో స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా స్వరాలు సమకూర్చగా, సెప్టెంబర్ 25న ఈ సినిమా గ్రాండ్‌గా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో పాల్గొన్న కీర్తి సురేష్ ఎమోషనల్ కామెంట్స్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా విశేషాలను పంచుకుంటూ.. "కార్తీక్ సుబ్బరాజ్ గారు నాకు ఈ సినిమా కథా సారాంశాన్ని పంపారు.

ఈ చిత్రంలో భాగం కావడం నాకు గర్వకారణం..






బిడ్డను దత్తత తీసుకుంటా..

పెళ్లి పేరుతో చేసే విలాసవంతమైన ఖర్చుల గురించి నటి శ్రుతి హాసన్ (Shruti Haasan) ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. తాను సింగిల్‌గా ఉండడంపై స్పందించారు. పెళ్లి అనేది రెండు మనసులకు సంబంధించిన విషయమన్నారు.

''నాకు వివాహబంధం అంటే చాలా ఇష్టం. కానీ, పెళ్లి పేరుతో బందీగా ఉండడం నచ్చదు. కొన్ని విషయాల్లో నా సొంత ఆలోచనలకే గౌరవం ఇస్తా. పెళ్లి పేరుతో భారీగా ఖర్చు పెట్టడం, ఆడంబరంగా వేడుక చేసుకోవడం ఎందుకు?. ఎక్కువ ఖర్చు చేసేవారిని నేనేం తప్పు పట్టడం లేదు. ఒక వేడుకకు అంత ఖర్చు చేసే బదులు.. ఆ డబ్బుతో దానధర్మాలు చేయొచ్చు. ఆ దిశగా ఆలోచించడం లేదని బాధగా ఉంటుంది. వివాహ వ్యవస్థకు నేనేం వ్యతిరేకిని కాదు. నిజం చెప్పాలంటే.. ఒకసారి పెళ్లి పీటల దాక వెళ్లి వెనక్కి వచ్చాను'' అని శ్రుతి హాసన్ తెలిపారు. ఇక మాతృత్వం గురించి మాట్లాడుతూ.. తనకు తల్లి కావాలని ఉందన్నారు. అందుకోసం బిడ్డను దత్తత తీసుకోవాలని ఉందని తెలిపారు.

గతంలోనూ శ్రుతి హాసన్ పెళ్లి గురించి మాట్లాడారు. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడినట్లు చెప్పారు. ఆ గుర్తింపును పెళ్లితో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుందన్నారు.



నాకు మాయ చేయడం తెలీదు..


'భ్రమయుగం'లో తన అద్భుతమైన నటనకు జాతీయ అవార్డు అందుకున్నారు అగ్ర కథానాయకుడు మమ్ముట్టి (Mammootty). ఆయన కెరీర్‌లో నాలుగోసారి నేషనల్ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన ఐదు దశాబ్దాల సినీ ప్రయాణం, అవార్డు గెలుచుకున్న పాత్ర వెనుక ఉన్న శ్రమ, నటనపై తన దృక్పథం గురించి మమ్ముట్టి మాట్లాడారు.

''దేశం గుర్తించడం ప్రతి కళాకారుడికి స్ఫూర్తిదాయకం. నాలుగు సార్లు ఈ పురస్కారాన్ని తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. నా దర్శకులకు, సాంకేతిక నిపుణులకు, ఇన్నేళ్లుగా అండగా నిలిచిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. భవిష్యత్తులో ఈ వేదికపై మరెన్నోసార్లు మెరవాలని ఆశిస్తున్నా. మీ కోసం ఏ కష్టమైనా పడడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను పాత్ర కంటే కథకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాను. పెద్దగా ప్రణాళికలు ఉండవు. మొదటి రోజు సెట్‌కు వెళ్లగానే ఈ సినిమా (Bramayugam) విషయంలో ఏదో అద్భుతం జరుగుతుందని ఎవరికీ తెలీదు. నాకు ఎలాంటి మేజిక్‌లు చేయడం రాదు. నా అదృష్టం కొద్దీ నటనకు ప్రాధాన్యం ఉన్న ఇలాంటి పాత్రలు నా వద్దకు వస్తాయంతే. ఆ పాత్రలకు నేను ప్రాణం పోస్తాను. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదే జరుగుతోంది'' అని మమ్ముట్టి తెలిపారు. జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని అందుకోవడం తన బాధ్యతను మరింత పెంచిందని ఆయన అన్నారు.తాజాగా 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో మమ్ముట్టి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. ఆయనతో పాటు కార్తిక్ ఆర్యన్(చందూ ఛాంపియన్) కూడా ఈ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. దీనిపై కార్తిక్ స్పందిస్తూ.. అవార్డు, తన తల్లిదండ్రులతో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దానికి 'నా ప్రపంచం' అనే క్యాప్షన్ పెట్టారు.



ప్రీతి ముకుందన్ 'అన్బిల్ అవన్' విడుదల వాయిదా..

యంగ్ హీరోయిన్ ప్రీతి ముకుందన్, టాలెంటెడ్ హీరో అశోక్ సెల్వన్ కాంబోలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'అన్బిల్ అవన్'. యూత్ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను దర్శకుడు ఆర్ కార్తికేయన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. ఈ చిత్రానికి ప్రముఖ రచయిత విఘ్నేష్ రాజా అద్భుతమైన కథను అందించారు. ఇక మ్యూజిక్ సెన్సేషన్ గోవింద్ వసంత ఈ సినిమాకు ప్రాణం పోసేలా సంగీతం అందిస్తున్నారు. హ్యాపీ హై పిక్చర్స్ మరియు ఐంగరన్ ఇంటర్నేషనల్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అయితే ఈ సినిమా విడుదల విషయంలో మేకర్స్ తాజాగా ఓ కీలక ప్రకటన చేసి ప్రేక్షకులకు షాక్ ఇచ్చారు. అసలు షెడ్యూల్ ప్రకారం ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల రిలీజ్ డేట్ వాయిదా పడినట్లు అధికారికంగా వెల్లడించారు. "మా 'అన్బిల్ అవన్' ట్రైలర్, ప్రచార కార్యక్రమాలకు మీరందరూ చూపిస్తున్న అపారమైన ప్రేమ, మద్దతుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. వివిధ మాధ్యమాలలో ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ నిజంగా మాకెంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. మీరు మాపై కురిపించిన నమ్మకానికి మేమంతా ఎంతో రుణపడి ఉంటాం" అని మేకర్స్ తెలిపారు. అయితే సినిమా వాయిదా పడటానికి అసలు కారణం కూడా వారే స్వయంగా వివరించారు. ముందుగా అనుకున్న దాని ప్రకారం సెప్టెంబర్ 25నే రావాల్సి ఉండగా.. సినిమాకు వస్తున్న అద్భుతమైన స్పందన, అలాగే డిస్ట్రిబ్యూటర్స్ చూపుతున్న అంతులేని ఆసక్తి, నమ్మకం ఈ చిత్రాన్ని మరింత ఘనంగా, పెద్ద ఎత్తున విడుదల చేయడానికి మమ్మల్ని గట్టిగా ప్రోత్సహించాయని తెలిపారు. అందుకే సినిమాను మరింత వైభవంగా ఆడియన్స్ ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ చిన్న మార్పు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రేక్షకులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అన్బిల్ అవన్' చిత్రం ఇప్పుడు సెప్టెంబర్ 25కి బదులుగా.. అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోందని వెల్లడించారు. ఈ అందమైన కథను అందరితో పంచుకోవడానికి తాము కూడా అస్సలు ఆగలేకపోతున్నామని అక్టోబర్ 2న థియేటర్లలో కలుద్దామని రాసుకొచ్చారు.



'జార్జ్ క్రిష్'.. శర్వానంద్‌కు జోడీగా
మానస వారణాసి

కథానాయకుడు శర్వానంద్ (Sharwanand) సరసన అందాల భామ మానస వారణాసి (Manasa varanasi) సందడి చేయనున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'జార్జ్ క్రిష్' (GeorgeKrish Movie). ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి మానస వారణాసి కథానాయికగా ఎంపికయ్యారు. ఈ మేరకు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. పూర్తిస్థాయి వినోదాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం థియేటర్లలో పండుగ వాతావరణాన్ని తీసుకురానుందని మేకర్స్ తెలిపారు. శర్వానంద్, మానస వారణాసిల కొత్త జోడీ చూడముచ్చటగా ఉందని, వెండితెరపై ఈ పెయిర్ ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న (GeorgeKrish Release date) ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ థియేటర్లలో విడుదల కానుంది.



'ది ప్యారడైజ్'తో నా కల నిజమైంది..

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'. సంచలన విజయం సాధించిన 'దసరా' తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న మూవీ కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పీక్స్‌కు చేరాయి. ఈ సినిమా మరికొద్ది గంటల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. జడల్ పుట్టుక, పోరాటం కల్పితం కావచ్చునని, కానీ అతని జడలు, రూపం తన చిన్ననాటి నుండి ప్రేరణ పొందాయని శ్రీకాంత్ తెలిపారు. తాను పెరిగేకొద్దీ, ఈ సినిమాలో చాలా సన్నివేశాలు తన చిన్ననాటి జ్ఞాపకాలతో ప్రభావితమయ్యాయని తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు.

తనకు ఐదేళ్ల వయసు వచ్చే వరకు అమ్మ జడలు వేసి కట్టేదని, పెద్దయ్యాక కమర్షియల్ సినిమాలో 70MM తెరపై జడలతో హీరో ఎలా కనిపిస్తాడో అని ఎప్పుడూ ఊహించుకునేవాడినని చెప్పారు. ఇక ఇప్పుడు ఆ కల నిజమైందని చెబుతూ.. జడల్‌తో ఉన్న తన హీరో నాని అన్నను అందరికీ పరిచయం చేస్తున్నానని, ఈ చిత్రం కేవలం తన కల మాత్రమే కాదని, ఇది తన స్వర్గం అని భావోద్వేగానికి లోనయ్యారు. కొన్ని గంటల్లో అందరికీ 'ది ప్యారడైజ్' ప్రపంచంలోకి స్వాగతం అంటూ ఆయన చేసిన ఈ పోస్ట్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. నాని మాస్ యాక్షన్ అవతార్‌ను బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.